RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :275 శనివారం , జనవరి 31, 2026, పేజీలు -20 వెల :5/-




# జనసంద్రమైన మేడారం

## హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ

### వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్మాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. -మిగతా2లో



## భారీగా తరలివచ్చిన భక్తులు

## క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మేడారం మహా జాతరలో సమ్మక్క, సారలమ్మలు గద్దెలనెక్కారు. ఈ నేపథ్యంలో ఆ వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం పోటెత్తారు. దీంతో భక్తులను కంట్రోలు చేయడం ఒకానొక దశలో తీవ్రంగా పరిణమించింది. ఇప్పటికే పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ జాతరకు హాజరై.. వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈనె 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ఇంకో వైపు జాతరలో జరుగుతున్న పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. అదే సమయంలో మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కారు అద్దాలతో మిగతా2లో

## జలశక్తి కమిటీ ముందు ముగిసిన భేటీ

- పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును తొలగించాలి
- కమిటీ ముందు తెలంగాణ డిమాండ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కేంద్ర జలవివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు ఈ భేటీ జరిగింది. అజెండాలో 12 అంశాలు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టవద్దని



కోరింది. ట్రైబ్యునల్ తీర్పు వచ్చే వరకు 50 శాతం వాడుకునే అవకాశం ఇవ్వాలని -మిగతా2లో



## కెసిఆర్‌కు సిట్ షాక్

-మరోమారు నోటీసులు జారీ
-ఫామ్‌హౌజ్ విచారణ కుదరదని స్పష్టీకరణ
-నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి
-ఆదివారం 3గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీస్
-న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి

2

### ఫాంహౌస్ లో కేసీఆర్ తో సమావేశమైన కేటీఆర్

మున్సిపల్ ఎన్నికలు, సిట్ నోటీసులపై కొనసాగుతున్న చర్చ



## ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

- క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్
- బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. -మిగతా2లో

## సిగాచి బాధితులకు పరిహారం.. ప్రభుత్వ తీరుపై హైకోర్టు ఆగ్రహం

-సిగాచి ఫార్మా ప్రమాద బాధితుల పరిహారంపై హైకోర్టు అసహనం
-ప్రభుత్వం తీరుపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం
-పరిహారం ఎప్పుడు, ఎంత ఇస్తారో చెప్పాలంటూ ప్రశ్నలు
-కంపెనీతో పాటు ఈపీఎఫ్, ఈఎస్ఐ డైరెక్టర్లకు నోటీసులు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా సిగాచి ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర 2లో

## ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ
అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. -మిగతా2లో

## తెలంగాణలో ఏమీ సాధించుకోలేక పోయాం

### సమ్మక్క జాతరలో కవిత ఆవేదన

తెలంగాణ ఏర్పడిన తర్వాత 12 ఏండ్లలో ఏమీ సాధించుకోలేక పోయామని మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు 2



## మహాత్మాగాంధీ 78వ వర్ధంతి.. రాష్ట్రపతి, పీఎం నివాళి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ రాజ్‌ఘాట్ (మహాత్ముని సమాధి)కి చేరుకుని నివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఈ సందర్భంగా మహాత్మునికి నివాళులర్పించారు. అలాగే కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌లు -మిగతా2లో



## వెనిజులా చమురు రంగంలో ప్రైవేటు సంస్థలకు అనుమతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వెనిజులా చమురు నిల్వలపై కన్నేసిన యూఎస్ ప్రెసిడెంట్.. జనవరి 3న ఆ దేశాధ్యక్షుడు మదురోతో పాటు ఆయన భార్యను కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తూతూమంత్రంగా -మిగతా2లో

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

-భారీగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు
-సాయంత్రం క్యూలో ఉన్న వారికి అనుమతి
-గజ్వేల్‌లో భారీ ర్యాలీ నిర్వహించిన ఎంపి రఘునందన్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో -మిగతా2లో

# జనసంద్రమైన మేడారం

**-మొదటిపేజీ తరువాయి:** ఆయన కారు అద్దాలతో పాటు స్థానిక షాపులను భక్తులు ధ్వంసం చేశారు. అలాగే భక్తుల రద్దీని నియంత్రించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని.. వారంతా వీవీఐపీలు, పోలీస్ కుటుంబాల సేవల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జాతరకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం.. సారలమ్మ, గురువారం.. సమ్మక్కలు గద్దెపైకి చేరుకున్నారు. దీంతో మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైనట్లయింది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువెల్ ఓరమ్ మేడారం విచ్చేసి.. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వీఐపీలు, వీవీఐపీలు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో 25 మంది ఐపీఎస్‌లు అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలివస్తున్నారు.

# హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ

**-మొదటిపేజీ తరువాయి:** దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

# సిగాచి బాధితులకు పరిహారం..

**-మొదటిపేజీ తరువాయి:** సంగారెడ్డి జిల్లా సిగాచి ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పరిహారం పంపిణీలో జాప్యం, స్పష్టత లేకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతేడాది సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో 56 మంది దుర్మరణం చెందగా, 8 మంది ఆచూకీ లభ్యం కాలేదు. మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ బాధితులకు పరిహారం అందించాలని, ఘటనపై సిట్ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వ తీరును తప్పుబట్టింది. “పరిహారం ఎంత ఇస్తామని చెప్పారు? ఎంత ఇస్తున్నారు? అసలు ఎప్పుడు ఇస్తారు?“ అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పరిహారం పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కంపెనీని, ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అలాగే ఈ కేసులో ఈపీఎఫ్ హైదరాబాద్ రీజినల్ కమిషనర్, ఈఎస్ఐ డైరెక్టర్, రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలిని సుమోటోగా ప్రతివాదులుగా చేర్చింది. కంపెనీ ప్రకటించిన పరిహారంతో పాటు చట్టప్రకారం అందాల్సిన ప్రయోజనాల వివరాలను సమర్పించాలని వారికి నోటీసులు జారీ చేసింది.

# ఫాంహౌస్ లో కేసీఆర్ తో సమావేశమైన కేటీఆర్

**-మొదటిపేజీ తరువాయి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ లో వీరి భేటీ కొనసాగుతోంది. మున్సిపల్ ఎన్నికలు, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు తదితర అంశాలపై వీరు చర్చిస్తున్నట్టు సమాచారం. కేసీఆర్ తో నిన్న హరీశ్ రావు భేటీ అయిన సంగతి తెలిసిందే. సిట్ అడిగే ప్రశ్నలు, సమాధాలు ఇచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వీరు చర్చించినట్టు తెలుస్తోంది. కేసీఆర్ కు అందిన నోటీసులను ఎలా ఎదుర్కోవాలి, ఈ విషయాన్ని పార్టీకి నష్టం కలగకుండా ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశంపై నిన్న హరీశ్ తో, ఈరోజు కేటీఆర్ తో చర్చిస్తున్నట్టు సమాచారం. రాబోయే రోజుల్లో రాజకీయ పరంగా ఎలాంటి అడుగులు వేయాలి, ఎలాంటి ప్రజా ఉద్యమాలను నిర్మించాలి, మీడియా ముందుకు ఎలాంటి అంశాలను తీసుకెళ్లాలనే అంశాలపై చర్చ జరుగుతోంది. మున్సిపల్ ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ దూకుడు తగ్గించాలనే పట్టుదలతో ఉంది.

# తెలంగాణలో ఏమీ సాధించుకోలేక పోయాం

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ ఏర్పడిన తర్వాత 12 ఏండ్లలో ఏమీ సాధించుకోలేక పోయామని మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో వేటిని కూడా సంపూర్ణంగా సాధించుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేడారంలో సమ్మక్క, సారలమ్మను ఆమె దర్శించుకున్నారు. అంతకు ముందు గట్టమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిలువెత్తు బంగారాన్ని అందించి మొక్కులు తీర్చుకున్నా రు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అమ్మవార్ల వారి జాతి కోసం చేసిన పోరాటం చరిత్రాత్మకమని చెప్పారు. ఇవాళ తెలంగాణ జాతి కోసం అందరం నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మన హక్కులను సాధించుకునేందుకు సమ్మక్క, సారలమ్మ స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. తల్లుల దయతో తెలంగాణ బాగుండాలని కోరుకుంటున్నట్టు ఆమె తెలిపారు.

# మహాత్మాగాంధీ 78వ వర్ధంతి.. రాష్ట్రపతి, పీఎం నివాళి

**-మొదటిపేజీ తరువాయి:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఈ సందర్భంగా మహాత్మునికి నివాళులర్పించారు. అలాగే కేంద్ర రక్షణశాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌లు మహాత్మునికి నివాళులర్పించారు. కాగా, ‘జాతిపితకు నా శతకోటి వందనాలు. బాపు ఎల్లప్పుడూ స్వదేశీకి బలమైన ప్రాధాన్యతనిచ్చారు. ఇది అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ప్రాథమిక స్తంభం కూడా. ఆయన వ్యక్తిత్వం, పనులు దేశ ప్రజలను విధి మార్గంలో నడవడానికి ఎప్పటికీ ప్రేరేపిస్తూనే ఉంటాయి. మానవాళి రక్షణ కోసం బాపు ఎల్లప్పుడూ అహింసా మార్గాన్నే అనుసరించాలని చెప్పారు. ఆయుధాలు లేకుండానే ప్రపంచాన్ని మార్చగల శక్తి అందులో ఉంది. అహింస అనేది అంతిమ కర్తవ్యం. అహింస అనేది అంతిమ తపస్సు. అహింస అనేది అంతిమ సత్యం. అది ధర్మాన్ని ముందుకు తీసుకెళుతుంది’ అని మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# కెసిఆర్‌కు సిట్ షాక్

**-మొదటిపేజీ తరువాయి:** ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, గురువారం సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

# జలశక్తి కమిటీ ముందు ముగిసిన భేటీ

**-మొదటిపేజీ తరువాయి:** కేంద్ర జలవివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు ఈ భేటీ జరిగింది. అజెండాలో 12 అంశాలు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టవద్దని కోరింది. ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు 50 శాతం వాడుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ అధికారులు లేవనెత్తిన పలు అంశాలపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. వారంలోగా అజెండా అంశాలు ఖరారు చేసి లిఖితపూర్వకంగా ఇవ్వాలని సీడబ్ల్యూసీ ఛైర్మన్ తెలిపారు. అజెండా అంశాలు ఖరారయ్యాక భేటీ తేదీని ఖరారు చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నదీ జలాల నిర్వహణ, వినియోగం విషయంలో కొనసాగుతున్న వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం శుక్రవారం ఢిల్లీలో ప్రారంభమైంది. సీడబ్ల్యూసీ ఛైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతోంది. కమిటీ తదుపరి చర్చల కోసం జల వివాదాలకు సంబంధించిన అజెండా అందజేయాలని కమిటీ సభ్యులను సీడబ్ల్యూసీ ఛైర్మన్ కోరారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ సలహాదారులు, ఇంజనీర్ ఇన్- చీఫ్‌లు, జలవనరుల శాఖ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ ఛైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజనీర్ హాజరయ్యారు. ఏపీ నుంచి జలవనరుల శాఖ అడ్వైజర్- వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పలువురు అధికారులు హాజరయ్యారు. అలాగే తెలంగాణ నుంచి ఆదిత్యనాథ్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, కేంద్ర రాష్ట్ర సమన్వయ అధికారి గౌరవ్ ఉప్పల్ హాజరయ్యారు.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం.. కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్ రెడ్డి.. పోలీసులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. తన వ్యాఖ్యల పట్ల వివరణ ఇచ్చారు. తన క్షమాపణల అనంతరం ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించాలని కౌశిక్ రెడ్డి కోరారు. అయితే ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ పేర్కొంది. మతం పేరుతో ఆరోపణలు చేయడం దారుణమని చెప్పుకొచ్చింది. కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై వ్యక్తిగత దాడి చేశారని అసోసియేషన్ మండిపడింది. మత మార్పిడుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ ఘటన సివిల్ సర్వీస్ అధికారుల మనోబలాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. ఎమ్మెల్యే ప్రవర్తనపై తక్షణ విచారణకు డిమాండ్ చేసింది. ఎమ్మెల్యే నుంచి బహిరంగ క్షమాపణ కోరింది. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి మతమార్పిడికి ప్రయత్నిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అతని మతం గురించి చేసిన ఆరోపణలతో తీవ్రంగా కలత చెందుతున్నామని పేర్కొంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి క్షమాపణలు తెలిపారు.

# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

**-మొదటిపేజీ తరువాయి:** ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మోరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగా కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

# వెనిజులా చమురు రంగంలోకి ప్రైవేటు సంస్థలకు అనుమతి

**-మొదటిపేజీ తరువాయి:** వెనిజులా చమురు నిల్వలపై కన్నేసిన యూఎస్ ప్రెసిడెంట్.. జనవరి 3న ఆ దేశాధ్యక్షుడు మదురోతో పాటు ఆయన భార్యను కిడ్నాప్ చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తూతూమంత్రంగా విచారణ జరిపి జైలులో నిర్బంధించింది. ఈ ఘటన తర్వాత వెనిజులాలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఉపాధ్యక్షురాలు డెల్సి రోడ్రిగ్జ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తాజాగా డెల్సీ చమురు రంగంలోకి ప్రయివేటు సంస్థలకు అనుమతిస్తూ రూపొందించిన చట్టంపై ఆమె గురువారం సంతకం చేశారు. వెనిజులా సహజ వనరులు ఇప్పటిదాకా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నాయి. కానీ అధ్యక్షురాలి డెల్సీ ఈ కొత్త చట్టంతో విదేశీ పెట్టుబడుల కోసం చమురు రంగంలోకి ప్రయివేటు సంస్థలకు ద్వారాలు తెరిచారు.కాగా, కొత్తగా తెచ్చిన ఈ చట్టం పార్లమెంటులో ఆమోదంచిన రెండు గంటల తర్వాత అధ్యక్షురాలు రోడ్రిగ్జ్ సంతకం చేశారు. దేశ భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు.

# తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల్' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎస్ఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ గడువు మగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది.అదే రోజు ÷నైల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు నిర్వహించి అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందే ప్రచారం ముగుస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరి 9వ తేదీన ప్రచారం బంద్ అవుతుంది. ఈ లెక్కన అభ్యర్థులు కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రచారం చేయాల్సి ఉంటుంది.చివరిరోజు గజ్వేల్‌లో బిజెపి అభ్యర్థి నామినేషన్‌లో మెదక్ ఎంపి రఘునందన్ రావు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

# కేసీఆర్‌పై రాజకీయ కక్షసాధింపు ఆపాలి: దమ్మపేట హైవే పై బీఆర్ఎస్ భారీ నిరసన

**– రేవంత్ రెడ్డి ప్రభుత్వ రాజకీయ కుట్రలను తిప్పికొడతాం: బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్**

**తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 30**





తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ కుతంత్రాలను నిరసిస్తూ దమ్మపేట మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మందలపల్లి ఎక్రోస్డ్డు (హైవే) పై భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారెంటీలు, 420 దొంగ హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, గత పది నెలలుగా పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజల దృష్టి మళ్లించడానికి బీఆర్ఎస్ అధినాయకత్వంపై అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని మండిపడ్డారు. 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ సాధించి, పదేళ్ల పాలనలో రాష్ట్ర రూపురేఖలు మార్చిన అచ్చమైన తెలంగాణ వాది కేసీఆర్ అని కొనియాడారు. హరీష్ రావు, కేటీఆర్ తర్వాత ఇప్పుడు సాక్షాత్తు కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం వెనుక రాజకీయ కక్ష తప్ప మరేమీ లేదని ఆయన స్పష్టం చేశారు. విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, త్వరలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ సమాజం బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఈ రాజకీయ నాటకాలను స్వస్తి పలికి, అక్రమ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరావు,మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు,యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,సర్పంచ్ లు కొమరం సుశీల, యట్ల రామదాసు, ఉప సర్పంచ్ రామకృష్ణ,మహేష్,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు జలగం వాసుగారు, దేవరపల్లి అజయ్,అల్ల జంగం, తుమ్మల లక్ష్మనరావు, చీకటి రామయ్య, అడపా కృష్ణయ్య, సోయం రాజబాబు, అబ్దుల్ జిన్న,పాస్యం ప్రసాద్, కోర్స వెంకటేశ్వరావు,ఎస్ సి సెల్ నాయకులు మద్దెల పుల్లారావు,కార్మిక సంఘం నాయకులు గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో )కొలికపోగు ధర్మ,వార్డు సభ్యులు ఉయ్యాల వెంకటేశ్వరావు, సున్నం నరేంద్ర,వల్లెపు నాగేశ్వరావు,మడిపల్లి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో గాంధీ వర్ధంతి వేడుకలు హాజరైన మందమల పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 30 తెలంగాణ పత్రిక**



ఉప్పల్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను శుక్రవారం నిర్వహించారు ఉప్పల్ వార్డు ఆఫీస్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజేందర్ బజార్ జగన్నాథ గౌడ్ ఈగ అంజనేయులు తెల్కల మోహన్ రెడ్డి ఆగం రెడ్డి లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవి రెడ్డి భూసం రఘునాథ రెడ్డి గొరిగే మహేష్ ఖాజా మౌలాన్ పూజారి హనుమంతు సుమన్ రెడ్డి బాబు జావేద్ విజయ్ కుమార్ జంగయ్యఎఅన్వర్ అఫ్జల్ వహీద్ మెహన్ నాయక్ నాగారం వెంకటేష్ రాములు నాగూర్ బాషా తిరుపతి బీరప్ప భాస్కర్ రెడ్డి బోడిగే మల్లేష్ ప్రశాంత్ రెడ్డి శివ గౌడ్ రంగుల శేఖర్ ముదిరాజ్ సాయి చంద్ర శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల ఉద్యమం నుంచి కార్పొరేషన్ పోరుకు కురిమెల్ల శంకరయ్య

**– 25వ వార్డు బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్**

**భద్రాద్రి కొత్తగూడెం: 30 జనవరి( తెలంగాణ పత్రిక)**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ జనరల్ వార్డు నుంచి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కురిమెల్ల శంకరయ్య నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆయనకు ధృవపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కురిమెల్ల శంకరయ్య మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా దేశంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ ఉద్యమ మార్గంలో పోరాటం చేస్తున్నానని తెలిపారు. బీసీలకు రాజకీయ అధికారం సాధించాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ద్వారానే సాధ్యమని నమ్మి పార్టీలో చేరి, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. స్వతంత్ర భారతదేశానికి 70 సంవత్సరాలు పూర్తయినా బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం లభించకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. అగ్రవర్ణ పార్టీల ఆధిపత్యానికి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిస్తూ, 25వ వార్డు నుంచి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జి తాండ్ర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మహా కుంభమేళను తలపించిన వీణవంక మినీ మేడారం జాతర





**– భక్తుల రద్దీతో జనసంద్రంగా మారిన వీణవంక రోడ్లు..**

**– వాహనాల రద్దీతో కరీంనగర్ ప్రధాన రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్..**

**వీణవంక ప్రతినిధి, జనవరి 30( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారం గా పిలవబడే సమ్మక్క– సారలమ్మ జాతర భక్తుల రద్దీతో మహాకుంభమేళను తలపించింది. శుక్రవారం భక్తులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు, సుదూర ప్రాంతాల నుండి వాహనాలతో రాగా, వాహనాల రద్దీతో, జాతర ప్రాంగణ సమీపంలో కరీంనగర్– జమ్మికుంట ప్రధాన రహదారిపై కొంత సమయం ట్రాఫిక్ నిలిచిపోగా దీనివల్ల భక్తులు, వాహన దారులు తీవ్ర అవస్థలు పడ్డారు. భక్తుల వాహనాలకు పార్కింగ్ హైస్కూల్లో ఏర్పాటు చేయగా, ప్రైమరీ స్కూల్, ఓల్డ్ హైస్కూల్,న్యూ హైస్కూల్ గ్రౌండ్ పూర్తిగా వాహనాలు,భక్తులతో రద్దీగా మారాయి. ఆసియాలో జరిగే అతిపెద్ద గిరిజన, జానపద జన జాతర, రెండేళ్ల ఒక్కసారి జరుపుకునే వనజాతరకు, ఆధ్యాత్మిక జాతరకు భక్తులు తండోపతండాలుగా విచ్చేసి, సమ్మక్క –సారలమ్మ తల్లులను క్యూ లైన్ లో నిలబడి, అమ్మవార్ల ప్రాంగణాలకు చేరుతూ, తలనీలాలను సమర్పిస్తూ,ఎత్తు బంగారు సమర్పిస్తూ, కానుకలను హుండీలో వేస్తూ, టెంకాయలను కొడుతూ, కుటుంబ సమేతంగా మొక్కలు చెల్లించుకున్నారు. వీణవంక యాదవ కులస్తులు వన జాతరలో ఆధ్యాత్మిక శోభతో ఉట్టిపడేలా, భక్తులు డప్పు, చప్పులతో, శివశక్తుల పూనకాలతో ప్రతి సంవత్సరం మాదిరిగా అంగరంగ వైభవంగా, అమ్మవార్ల ప్రాంగణానికి చేరుకొని, అమ్మవార్ల గద్దెలను నమస్కరిస్తూ, పసుపు, కుంకుమను ధరిస్తూ,అమ్మవార్లకు మొక్కులు చెల్లించు కున్నారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన, వీణవంక మినీ మేడారానికి భక్తుల రాక ఏటేటా పెరుగు వస్తుంది. జాతర ప్రక్కన ఉన్నటువంటి జంపన్న వాగులో స్నానం ఆచరిస్తూ, పెద్దమ్మ తల్లిని దర్శించుకుని, సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో భక్తులు సేద తీరుతూ, జమ్మికుంట– కరీంనగర్ ప్రధాన రహదారిని కలిపే, జాతరను బ్రిడ్జి పై నుండి పూర్తి వీక్షిస్తూ, సంతోష సంబరాలతో, జంపన్న వాగులో కుటుంబ సమేతంగా సెల్ఫీలు దిగుతూ, అమ్మవార్లకు ఎదుర్కొన్న ఎగురవేస్తూ, అమ్మవార్లకు మరో మారు నమస్కరిస్తూ, మమ్మల్ని మా పిల్లల్ని, చల్లగా కాపాడు తల్లి అంటూ, అమ్మవారిని స్మరిస్తూ, భక్తులు తిరిగి ఇండ్లకు సంతోషంగా బయలుదేరారు. భక్తులు మాట్లాడుతూ... వీణవంక మినీ మేడారం జాతర లో భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన , ధర్మకర్తలైన పాడి రామకృష్ణారెడ్డి,యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డికి, పోలీస్ యంత్రాంగానికి, భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మల్లుపల్లి లో సివిల్స్ రైట్స్ డే నిర్వహణ



**భిక్కనూరు జనవరి 30 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండలంలోని మల్లుపల్లి గ్రామంలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు,సమాన హక్కుల స్థాపన సామాజిక న్యాయ సూత్రాల పట్ల అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం,ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, గ్రామ పాలన అధికారి లింగయ్య,ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ సాయిలు, గ్రామ సర్పంచ్ నారాయణ, ఉపసర్పంచ్ మోకాళ్ళ సుజాత ,వార్డు సభ్యులు సిద్ధారెడ్డి, కిషన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నూతన ప్రెస్ క్లబ్ కమిటీని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 30 జనవరి 2026**

మండల కేంద్రంలోని నూతన ప్రెస్ క్లబ్ కమిటీని శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది. అధ్యక్షులు బాలరాజ్, ఉపాధ్యక్షులు శివసాగర్, ప్రధాన కార్యదర్శి కేశపాగ నారాయణ, సంయుక్త కార్యదర్శి ల్యాబ్ సురేష్, నరేష్ గౌడ్ కోశాధికారి, కార్యవర్గ సభ్యులు హరీష్ గౌడ్, శ్రీనివాసులు, నరేష్, కిట్టు స్వామి మద్దిలేటి మరియు గౌరవ అధ్యక్షులు రంగస్వామి, రవీందర్ గౌడ్, వేణుగోపాల్ లను శ్రీ రంగనాయక స్వామి గుడి దగ్గర శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి మరియు గ్రామ అధ్యక్షుడు గోవిందు, విష్ణు ముదిరాజు, రామచంద్రయ్య యాదవ్, బహుజన రమేష్, వార్డ్ సభ్యులు నవీద్,మరియు పశువుల శేఖర్,అబ్దుల్ సమీర్, రాజవర్ధన్, రామరాజు, తిరుపతయ్య, వెంకటేష్, రవి, కుమ్మరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

**– జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి.**



**హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక)**

శుక్రవారం జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహం దగ్గర అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్ మాట్లాడుతూ దేశానికి గాంధీ మహాత్ముడు చేసిన ఉప్పు సత్యాగ్రహం స్వాతంత్రం తీసుకురావడానికి ఎనలేని కృషి చేసిన వ్యక్తిగా కొనియాడుతూ పాలాభిషేకం చేసి పూలమాలలు అలంకరించడం జరిగినది. కార్యక్రమానికి అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి రేణికుంట రాజు, ఆర్థిక కార్యదర్శి అయితు శ్రీనివాస్, జెడ్ సీ అయితు రమేష్, జిల్లా ఆఫీసర్స్ వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మహాత్మ గాంధీ వర్ధంతి.. నివాళులర్పించిన ప్రముఖులు

**భిక్కనూరు జనవరి 30 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**



భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల మార్కెట్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి 78వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాట్లాడుతు మహాత్మా గాంధీ అహింసా విధానంతో కోట్ల మంది దేశ ప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్రం సాధించారు, గాంధీజీ బోధనాలైనా సత్యం, అహింస, శాంతి,సేవ అనే సిద్ధాం తాలను ప్రతి ఒక్కరు నిత్యం పాటించాలని, స్వదేశీ మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బల్యాల సుదర్శన్, భిక్కనూరు గ్రామ ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, నీల అంజయ్య, లింగాల రాజబాబు గౌడ్, వార్డు సభ్యులు గజ్జె వేణు, మహిపాల్ రెడ్డి, ఉప్పరి సాయిలు, బత్తుల బాగులు, నర్మాల రామచంద్రం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 21 డివిజన్ లో నామినేషన్ వేసిన వరాల నర్సింగం

కరీంనగర్ టౌన్,జనవరి30(తెలంగాణ పత్రిక)ం



ఈరోజు 21 డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరాల నర్సింగం నామినేషన్ వేయడం జరిగింది. మీ అందరి ఆశీర్వాదం కావాలి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. డివిజన్ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిచాలని వేడుకొన్నారు. మీ అందరి ఆధారభిమానాలతో మీరు ఇస్తున్న ప్రోత్సహం, సహాయ సహకారాలతో ముందుకు నడుస్తూ మీ అందరి లో ఒకడిలా, మీ అన్న గా ఎల్ల వేళల మీతో ఉంటూ 21వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాను అన్నారు.అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## గద్దెల పై కొలువు దీరిన వనదేవతలు





కరీంనగర్ టౌన్,జనవరి30 (తెలంగాణ పత్రిక)ం

కరీంనగర్ జిల్లా,మల్కాపూర్ లక్ష్మి పూర్ గ్రామం లో శ్రీశ్రీ సమ్మక్క, సారలమ్మ మహా జాతర శుక్రవారం అత్యంత వైభవంగా కొనసాగింది. శ్రీశ్రీ సమ్మక్క, సారలమ్మ పూజారులు పల్లె శ్రీనివాస్ ఆధ్వర్యంలో అడవి ప్రాంతంలోని గుట్ట నుండి సమ్మక్క తల్లిని ఆదివాసుల సాంప్రదాయం ప్రకారం రహస్య పూజలు నిర్వహించి, కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్క దేవతను గురువారం రాత్రి డప్పు చప్పుళ్ళు, డోలు వాయిద్యాలతో, నుత్యాలు చేస్తూ, శివసత్తుల పూనకాలతో అమ్మవారిని గద్దెలపై ప్రతిష్టించారు. ప్రతిష్టించిన అనంతరం పూజారులు పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుని కోళ్లు, యాటపోతుల ను బలిచ్చారు. తల్లి రాకతో ఆలయ ప్రాంగణమంతా శివసత్తుల పూనకాలతో మారు మ్రోగింది. జాతరలో వైద్య శిబిరాలు కూడా నిర్వహించారు.

## అప్రమత్తంగా ఉంటూ.. వాహనాలను తనిఖీ చేయాలి

- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- సంకేపల్లి, శాత్రాజపల్లి, కోనాయపల్లి ఎస్.ఎస్.టీ చెక్ పోస్టుల తనిఖీ




వేములవాడ, జనవరి, 30 తెలంగాణ పత్రిక.

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ (స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్) చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ మున్సిపల్ పరిధిలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న సంకేపల్లి, జగిత్యాల రోడ్డులో ఉన్న శాత్రాజపల్లి, కోరుట్ల రోడ్డులో కోనాయపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.టీ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, తరలించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చెక్ పోస్టులో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించి, ఇప్పటి వరకు తనిఖీ చేసిన వాహనాల వివరాలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు ఉన్నాయా లేదా అనే అంశాలపై ఆరా తీశారు. వాహనాల తనిఖీ ప్రక్రియ కట్టుదిట్టంగా చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు.అలాగే ప్రతి తనిఖీ వివరాలను స్పష్టంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, వీడియో రికార్డింగ్ చేయాలని ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు చెక్ పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.తనిఖీలో తహసీల్దార్ జయంత్ కుమార్, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 12 గంటలు దాటిన గణపురం ఎంపీడీవో ఆఫీస్ తాళం తీయని వైనం..!

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 30తెలంగాణ పత్రిక:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలు దాటిన ఎంపీడీవో ఆఫీస్ తాళం తీయని వైనం చూసి తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి తో చరవాణిలో మాట్లాడుతూ 12 గంటలు దాటిన ఇంతవరకు ఆఫీస్ తాళం తీయకపోవడం ఏంటని అంటూ ఇది ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత సీనియర్ అసిస్టెంట్ శ్యాంసుందర్ ను వివరణ అడగగా ఎంపీడీవో,ఒక జూనియర్ అసిస్టెంట్, మేడారం జాతరకు డ్యూటీ పై వెళ్లడం జరిగింది అన్నారు. టైపిస్ట్ ఆరోగ్యరీత్యా ఒకరోజు లీవ్ తీసుకుని హాస్పిటల్ కి వెళ్లినట్లు తెలియజేశారు. ఒకఅటెండర్ ఒకరోజులీవ్ లో మేడారం జాతరకు వెళ్లడం జరిగిందన్నారు.ఆఫీస్ సూపర్డెంట్ లాంగ్ లీవ్ లో ఉన్నారన్నారు. మహిళ అటెండర్ జయప్రద ఎలాంటి పర్మిషన్ లీవ్ లేకుండా విధులకు డుమ్మా కొట్టి జాతరకు వెళ్లినట్లు తెలిపారు. ఒక జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ ఇద్దరం మాత్రమే విధులకు హాజరైనట్లు చరవాణి ద్వారా తెలియ జేశారు. ఎలాంటి పర్మిషన్ లీవ్ లేకుండా విధులకు డుమ్మా కొట్టి జాతరకు వెళ్లిన మహిళా అటెండర్ జయప్రద ఎంపీడీవో ఆఫీస్ తాళం తీయలేదని తెలియజేశారు. ఎలాంటి పర్మిషన్ లీవ్ లేకుండా విధులకు డుమ్మా కొట్టిన వెళ్లిన అటెండర్ పై జిల్లా పంచాయతీ అధికారి తగు చర్యలు తీసుకోవాలి అని చరవాణి ద్వారా మధ్యాహ్నం12 గంటలు దాటిన ఎంపీడీవో ఆఫీస్ తాళం తీయకపోవడం విడ్డు రమ్మన్నారు.ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.



## అమీన్పూర్‌లో అంగరంగ వైభవంగా మినీ మేడారం సమ్మక్కసారక్క జాతర

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 30 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలో మినీ మేడారంగా పేరుగాంచిన సమ్మక్కసారక్క జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. జాతరలో భాగంగా నిర్వాహకులు సమ్మక్కసారలమ్మ అమ్మవార్లను గద్దెలపైకి తీసుకువచ్చారు.గద్దెలపై కొలువుతీరిన అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బుధవారం సారలమ్మ గద్దెపైకి చేరగా, గురువారం సమ్మక్క గద్దెపైకి చేరుకున్నారు. అమ్మవార్ల దర్శనానికి భక్తులు బారులు తీరారు. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు, నైవేద్యాలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తుండటంతో రేపు, ఎల్లుండి మరింతగా భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తాగునీరు, పారిశుధ్యం వంటి ఏర్పాట్లను



పోలీస్ శాఖ, జిహెచ్ఎంసి శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరను సజావుగా కొనసాగిస్తున్నామని నిర్వాహకులు నీలం బిక్షపతి తెలిపారు.

## నిజాయితీ పరుడు డాక్టర్ రాజన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్
- 42 డివిజన్లో డాక్టర్ రాజన్న భారీ ర్యాలీ

కరీంనగర్ టౌన్,జనవరి30(తెలంగాణ పత్రిక)

కరీంనగర్లో డొక్కు స్కూటర్ పై తిరిగిన మాజీ మేయర్ సునీల్ రావు వందల కోట్లు అక్రమంగా సంపాదించారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. సునీల్ రావు వందల కోట్లు అక్రమంగా అర్జించి వందల కోట్లకు పడగలెత్తాడని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు దోచుకొని తెలంగాణలో ఏ రాజకీయ నేత నిర్మించని విధంగా అధునాతన భవనాన్ని వందల కోట్లు పెట్టి నిర్మించుకున్నారని ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్ లోన్ 42వ డివిజన్ భగత్ నగర్ లో డాక్టర్ రాజన్న నామినేషన్ దాఖలు చేసేందుకు వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటాలు నృత్య ప్రదర్శనలు వందలాది మంది డివిజన్ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ మాట్లాడుతూ సునీల్ రావు మేయర్ గా ఉన్న సమయంలో కరీంనగర్ ప్రజలను జలగలాగా పీకుతున్న అవినీతిపరుడు సునీల్ రావని ధ్వజమెత్తారు. ఆయన అవినీతి కరీంనగర్ ప్రజలందరికీ తెలుసు అని ఈసారి డివిజన్ ప్రజలు కార్పొరేషన్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాంటి వ్యక్తికి రాజకీయాల్లో స్థానం ఉంచవద్దని ప్రజలంతా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ పేరిట వందల కోట్లు దోచుకొని నీతి వాక్యాలు మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. సునీల్ రావ్ బాగోతాన్ని వీడియోలతో సహా నిజాయితీపరుడు మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు బయటపెట్టిన సునీల్ రావుకు సిగ్గు రాలేదని మండిపడ్డారు. కరీంనగర్ లో బిల్డింగ్ కట్టినా అపార్ట్మెంట్ కట్టినా దుకాణం పెట్టినా దౌర్జన్యంగా కప్పం వసూలు చేసిన అవినీతిపరుడు అక్రమార్కుడు సునీల్ రావని విమర్శించారు. ఇతరుల జేబులో చేతులు పెట్టి డబ్బులు లాక్కున్న గజదొంగ సునీల్ రావని ఆరోపించారు. 42వ డివిజన్లో కాంగ్రెస్ నుంచి డాక్టర్ రాజన్న పోటీ చేస్తుండడంతో సునీల్ రావులో వణుకు మొదలైందని ఓడిపోత ననే భయంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని



పేర్కొన్నారు. సునీల్ రావుకు డివిజన్ ప్రజలు కారు కాల్చి వాత పెట్టి బండకేసి కొట్టాలని అలాంటి వ్యక్తిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మళ్లీ గెలిస్తే సునీల్ రావు అవినీతి మరింత రెట్టింపు అవుతుందని ప్రజలంతా విషయం గుర్తు పెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆఫీసర్ గా పని చేసిన మంచి వ్యక్తి నిజాయితీపరుడు డాక్టర్ రాజన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నీతిగా నిజాయితీగా సేవలందిస్తారని రాజేందర్రావు పేర్కొన్నారు. తనపై వ్యక్తిగతంగా దూషణలకు దిగుతూ ఆరోపణలు చేయడం దారుణమని ఆయనకు రాజకీయ విలువలు లేవని ఎవరిని పడితే వారిని ఇష్టమొచ్చినట్లు తిట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. మా తండ్రి జగపతిరావు దగ్గర శిష్యుడిగా పనిచేసి మా కుటుంబానికి వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. డివిజన్ ప్రజలు కూడా ఆయన నమ్మడం లేదని ఆయనకు ఓటమి భయం పట్టుకుందని రాజేందర్రావు పేర్కొన్నారు. కరీంనగర్ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో చిత్తుచిత్తుగా సునీల్ రావు ఓడిపోవుతున్నారని తెలిపారు. నీతిగా నిజాయితీగా వ్యవహరించే డాక్టర్ రాజన్నను అత్యధిక మెజార్టీతో ప్రజలంతా గెలిపించాలని కోరారు. అవినీతిపరుడు అక్రమార్కుడు సునీల్ రావు నుంచి డివిజన్ ను ప్రజలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజన్న గడ్డం విలాస్ రెడ్డి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బట్టు వరప్రసాద్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ఖర్చులు వెల్లడించాలి



- జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి

నిర్మల్ జిల్లా :- ప్రతినిది జనవరి 30 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా తమ ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులకు



ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని రకాల ఫారాలు, రిజిస్టర్లను సక్రమంగా పూరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజావుద్దీన్, డీఈవో భోజన్న, డీసీఓ నర్సయ్య, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్రంపాడును ముంచెత్తిన భక్తజనం

- నిండు జాతరగా సమ్మక్క సారలమ్మ
- వనదేవతల జాతరలో భక్తుల మహా ప్రవాహం
- జాతర పర్యవేక్షణలో ఆయా శాఖల అధికారులు

ఆత్మకూరు: జనవరి 30, (తెలంగాణ పత్రిక):

మినీ మేడారం గా పేరుగాంచిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపాడు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర నిండు జాతరగా కొనసాగుతోంది. శుక్రవారం వనదేవతల దర్శనానికి తెలంగాణ నలుమూలలతో నుంచి లక్షలాది భక్తులు తరలిరావడంతో అగ్రంపాడు గ్రామం భక్తిసంద్రంగా మారింది.

**ఉప్పొంగిన అగ్రంపాడు**

శ్రీ సమ్మక్క, శ్రీ సారలమ్మ దేవతలు గద్దెలపై కొలువుదీరిగా సంప్రదాయబద్ధంగా భక్తులు బెల్లం, కొబ్బరికాయలు, కోళ్లను మొక్కుబడిగా సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

**- భక్తి, పూనకాల మధ్య వనదేవతల మహాజాతర**

అమ్మవారి దర్శన సమయంలో భక్తుల్లో పూనకాలు వెల్లువెత్తాయి. మహిళలు, యువతులు అమ్మవారి నామస్మరణతో భక్తి పరవశులై నృత్యాలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. డప్పులు, భజనలు, గిరిజన వాయిద్యాలతో జాతర ప్రాంగణం మార్మోగింది.

**- అగ్రంపాడు మినీ మేడారంగా మారింది**

జాతర సందర్భంగా అగ్రంపాడు గ్రామం మేడారం జాతరను తలపించేలా దర్శనమిచ్చింది. ఎటు చూసినా భక్తుల సందడి, పూజా సామగ్రి విక్రయ దుకాణాలు, తాత్కాలిక ఏర్పాట్లతో గ్రామమంతా పండుగ కళ సంతరించుకుంది.





**- భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు**

జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా శాఖ అధికారులు సమన్వయం తో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు పార్కింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

**- భక్తుల విశ్వాసానికి ప్రతీకగా సమ్మక్క సారలమ్మ**

శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. అమ్మవారి కృపతో తమ కష్టాలు తీరుతాయని విశ్వసిస్తూ భక్తులు పెద్ద ఎత్తున ఈ జాతరలో పాల్గొంటున్నారు.

**- పోలీస్ , వైద్య , రెవెన్యూ, మండల అధికారుల సేవలు అభినందనీయం**

జాతర సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పోలీసు శాఖ వరంగల్ సిపి ఆదేశాలతో డిసిపి అంకిత కుమార్, పరకాల ఏసీపి సతీష్ బాబు, సిఐలు ఆత్మకూర్ సంతోష్, క్రాంతి కుమార్, ఎస్ఐలు తిరుపతి సతీష్ పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల క్యూల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు జాతర ప్రాంగణంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులకు తక్షణ వైద్య సేవలు అందించారు. అంబులెన్స్‌లు ఎప్పటికప్పుడు అందుబాటు లో ఉంచి, స్వల్ప అస్వస్థతకు గురైన భక్తులకు వెంటనే చికిత్స అందించడంతో పలువురు భక్తులు వైద్య సిబ్బందిని ప్రశంసించారు. పోలీసు, వైద్య అధికారుల సమన్వయంతో జాతర ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా కొనసాగుతోందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఆర్డిఓ నారాయణ, తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి,జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు కమలాపురం రమేష్, బోరిగం స్వామి, జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో అన్నివేళలా పర్యవేక్షించారు.

# పశు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

- జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, అయోధ్యాపురం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి స్థానిక పశువైద్యాధికారి డాక్టర్. యం. రాము పీవీసీ. భూపతిపేట హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. దూడ పుట్టిన గంటలోపు జున్నుపాలు త్రాగించవలెనని తెలిపారు. పుట్టినరోజు ప్రతి దూడకు ధనుర్వాతం రాకుండా టిటి ఇంజక్షన్ వన్ ఎం.ఎల్. వేయించవలెనని, దూడ పుట్టిన మూడవ రోజు విటమిన్ ఏ





ఇంజక్షన్ 2ఎం ఎల్. వేయించవలెనని, రైతులు గేదెలు, ఆవులలో ఎద లక్షణాలు గుర్తించి కృత్రిమ గర్భధారణ చేయించవలెనని సూచించారు. అనంతరం పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ యండి. జహంగీర్ మాట్లాడుతూ.. కేవలం ఆడ దూడలు పుట్టే సెక్స్ సార్టెడ్ సెమెన్ అందుబాటులో ఉందన్నారు. దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసువాలని సూచించారు. ఈ శిబిరంలో 59 పశువులు రాగా, 20 ఎదకురాని పశువులకు చికిత్సలు, 23 దూడలకు నట్టల నివారణ ఖనిజ లవణాల, ఖనిజ లవణాల మందులు, 2 గర్భకోశ వ్యాధులు, 14 చూడి నిర్ధారణ, 7 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు బి.సుధాకర్, యం. సురేష్ , బి. పూల్ సింగ్ , గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## వీణవంక లో హైకోర్టు ఉత్తర్వుల మేరకు మినీ మేడారం జాతర ను నిర్వహించాం

- అధికారుల సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు..
- యుఫ్ టివి సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, జనవరి 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న సమ్మక్క -సారలమ్మ జాతర ఉత్సవాల భాగంగా, గురువారం సాయంత్రం సమ్మక్క తల్లి గద్దెకు రాకుండానే, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరసన తెలుపుతూ, ఫెడలిస్ట్ భావనతో, సిపి ప్రైవేట్ వ్యక్తులకు కొమ్ముకాస్తున్నాడని, సర్పంచు లేకుండానే జాతర నిర్వహణ ఎలా జరుగుతుందని ఆరోపిస్తుండగా, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే మాటలను ఖండిస్తూ, యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి, వీణవంకలోని తన నివాస గృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. వీణవంక మినీ మేడారం జాతర ఉత్సవాలు గత 50 సంవత్సరాలుగా మా పూర్వీకులు మేము,వీణవంక గ్రామ ప్రజలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు గ్రామస్తుల సహకారంతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో ఇదే విషయంపై కోర్టుకెళ్లగా, హైకోర్టు అప్పుడే జాతర నిర్వహణ పాడి రామకృష్ణారెడ్డి, పాడి ఉదయ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రస్తుతం హైకోర్ట్ మాకే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, కోర్టు ఉత్తర్వులను అనుసరిస్తూ, ఎండోమెంట్ అధికారులు, పోలీస్ శాఖ సహకారంతో జాతర నిర్వహణ జరిగిందని, గురువారం సాయంత్రం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 50 వసంతాల మినీ మేడారం ఉత్సవాలను జీర్ణించుకోలేక, సమ్మక్క తల్లి గద్దెకు రాకముందే, గద్దెలపై నిలబడి నిరసన తెలుపడం సరికాదని,




హుజురాబాద్ నియోజకవర్గంలో రెండు లక్షల అరవై వేల పైచిలుకు ప్రజలు ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్నారని, ప్రజలకు కావలసిన అవసరాలను అసెంబ్లీలో ప్రస్తావిస్తూ, నిరంతరం ప్రజల సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు కావలసిన , ప్రభుత్వం నుంచి రావలసిన పథకాల పంపిణీకి సహకరించాలన్నారు.ఈ జాతర నిర్వహణలో నలుగురు దళిత సర్పంచులు ఉన్నారని, వీణవంక సర్పంచిని కించపరచాలని అనడం సరికాదని, ఎండోమెంట్ అధికారులు స్వయంగా వెళ్లి , వీణవంక గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్ ను జాతర నిర్వహణకు మాతో కలిసి రావాలని కోరడం జరిగిందని, ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తిస్తూ సిపి,ఎసిపిలను దుర్భాసులాడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రజా ప్రతినిధి ఎల్లప్పుడూ ప్రజా సమస్యపై పోరాడుతూ, వీణవంక గ్రామ అభివృద్ధిలో మాతో కలిసి రావాలని కోరారు. ఈ జాతర నిర్వహణకు సహకరించిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 48 డివిజన్ లో నామినేషన్ వేసిన అబ్దుల్ హది

కరీంనగర్ టౌన్,జనవరి30(తెలంగాణ పత్రిక)

ఈరోజు 48 డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్, అబ్దుల్ హది ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది.మీ అందరి ఆశీర్వాదం కావాలి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. డివిజన్ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిచాలని వేడుకొన్నారు. కార్పొరేటర్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాను అన్నారు.అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## 12డివిజన్ లో నామినేషన్ వేసిన చొప్పరి జయశ్రీ-వేణు



కరీంనగర్ టౌన్,జనవరి30(తెలంగాణ పత్రిక)

ఈరోజు 12 డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్, బీజేపీ పార్టీ అభ్యర్థి చొప్పరి జయ శ్రీ-వేణు నామినేషన్ వేయడం జరిగింది. మీ అందరి ఆశీర్వాదం కావాలి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. డివిజన్ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిచాలని వేడుకొన్నారు. మీ అందరి ఆధారభిమానాలతో మీరు ఇస్తున్న ప్రోత్సహం, సహాయ సహకారాలతో ముందుకు నడుస్తూ మీ అందరి లో ఒకదానిల, మీ మనిషిగా, మీ బిడ్డగా, మీ అక్కాచెల్లి గా ఎల్ల వేళల మీతో ఉంటూ 12వ డివిజన్ బీజేపీ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నాను అన్నారు.అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## 13 డివిజన్ లో నామినేషన్ వేసిన కంజర్ల రేణుక



కరీంనగర్ టౌన్,జనవరి30(తెలంగాణ పత్రిక)

ఈరోజు 13 డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్, బీ ఆర్ యస్ పార్టీ అభ్యర్థి కంజారళ్ల రేణుక నామినేషన్ వేయడం జరిగింది.మీ అందరి ఆశీర్వాదం కావాలి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించగలరని అన్నారు. డివిజన్ ప్రజలు భారీ మెజారిటీ తో గెలిపిచాలని వేడుకొన్నారు. మీ అందరి ఆధారభిమానాలతో మీరు ఇస్తున్న ప్రోత్సహం, సహాయ సహకారాలతో ముందుకు వస్తున్నాను అన్నారు.అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఫ్ పేదలకు వరం



పాపన్నపేట, ప్రతినిధి జనవరి 30:(తెలంగాణ పత్రిక)

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని పాపన్నపేట కాంగ్రెస్ నాయకులు నరేందర్ గౌడ్ అన్నారు. మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పాపన్నపేట గ్రామానికి చెందిన బెస్త శివయ్య,సుంకరి అశోక్ లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గ్రామాల్లో పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. నాయకులు ఖలీమ్,కిష్టయ్య,సంగమేశ్వర్, సత్యగౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 30 తెలంగాణ పత్రిక

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని హెచ్ బీ కాలనీ సబ్ స్టేషన్ ఆవరణ లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం యొక్క 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి మొదట అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ ఫోర్మెన్ వెంకన్న పోలేపాక అంజయ్య, మునుగంటి రాంప్రదీప్ వంజరి ప్రవీణ్ కరిపే చారి ఉల్లెం బాలరాజు మల్లేష్ గౌడ్ దేవేందర్ కుమార్ నవీన్ గౌడ్ ప్రసాద్ శేఖర్ గౌడ్ కుమార్ కిషోర్ నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## వికేఎస్పి ఆధ్వర్యంలో గాంధీకీ పాలాభిషేకం

హుజురాబాద్ జనవరి 30 (తెలంగాణ పత్రిక)



వికేఎస్పి జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక గాంధీ చౌరస్తాలోని గాంధీ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి అంజలి ఘటించడం జరిగింది, ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గుండా రాజేంద్రప్రసాద్,ప్రధాన కార్యదర్శి చందా సంతోష్, కోశాధికారి చిరురాల పూర్ణచందర్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, జిల్లా ఆఫీసర్స్ గంప సురేందర్, ఆకిన పెల్లి శ్రీనివాస్, రావికంటి నీలకంఠం,అయిత రమాదేవి, వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

## రాజీవ్ నగర్ న్యూ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జగపతి 30 తెలంగాణ పత్రిక

మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ నూతన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సంఘ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు ఈ సందర్భంగా సంఘం చేపట్టనున్న కార్యక్రమాలు ప్రజా సంక్షేమ కార్యకలాపాల గురించి ఎమ్మెల్యే కు వివరించారు కార్యక్రమానికి హాజరై సంఘానికి సహకరించాలని వారు కోరారు దీనికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సాను కూలంగా స్పందిస్తూ తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## "ముఠాగా ఏర్పడి చోరీలకు యత్నం.

- కేసులు సవాలుగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు సీసీటీవీ ఆధారంగా నిందితులను పట్టుకున్న పోలీసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 30 తెలంగాణ పత్రిక

ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వరుస నేరాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరితో పాటు దొంగ సొత్తు కొనుగోలు చేసిన బీహార్‌కు చెందిన సీరామ్ సవ్ బీరేంద్ర ను కూడా ట్రాన్సిట్ వారెంట్‌పై మేడిపల్లి తీసుకువచ్చి ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు నిందితులను బీహార్ నుంచి మేడిపల్లికి తీసుకువస్తున్నట్లు డీసీపీ తెలిపారు. నిందితులు గతంలో నల్గొండ, వరంగల్, జనగాం పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా పలు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. వారి నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.2,04,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని డీసీపీ సురేష్ కుమార్ అభినందించి రివార్డులు అందించారు. రిమాండ్ అనంతరం కేసుపై మరింత లోతుగా దర్యాప్తు చేపడతామని తెలిపారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 30 తెలంగాణ పత్రిక



మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఓల్డ్ మల్లాపూర్ లోని మహాత్ముని విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు బస్తి వాసులు పాల్గొన్నారు.

# రూ.160 కోట్లతో లింక్ రోడ్ నిర్మాణానికి ఆమోదం పట్ల సర్వత్రా హర్షం

- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల పాలాభిషేకం
- కాలనీలవాసులతో కలిసి పాల్గోన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 30 తెలంగాణ పత్రిక

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అంబర్ పేట అలీ కేఫ్- ఉప్పల్ నల్ల చెరువు వరకు లింక్ రోడ్ నిర్మాణ పనులకు ఆమోదంతో సర్వత్రా హర్షం వ్యక్తమవు తోంది. అంబర్ పేట పటేల్ నగర్ రామంతాపూర్ ఉప్పల్ భగాయత్ డి మార్ట్ మెట్రో క్యాష్ అండ్ క్యారీ మీదుగా వరంగల్ జాతీయ రహదారికి కలుపుతూ ఈ రహదారిని ఏర్పాటుకు అడుగులు పడటంతో ఈ ప్రాంత వాసుల కల నెరవేరనుంది. ఈ రోడ్ నిర్మాణానికి రూ.160 కోట్ల నిధులు మంజూరుతో ఈ ప్రాంతంలోని కాలనీ వాసులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పటేల్ నగర్ రామంతాపూర్ ఉప్పల్ ప్రాంతాలలోని కాలనీవాసులు త్వరలోనే పనులు చేపట్టబోయే లింక్ రోడ్ మార్గంలో జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు భారీ పాదయాత్ర చేపడతారు అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపిందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి భారీ నిధులను మంజూరు చేయిస్తున్నారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తాఫిక్ డివిజన్ అధ్యక్షులు రఫిక్ వలపు శ్రీకాంత్ యాదవ్ జలీల్ పాషా కాలనీ అధ్యక్షులు టీవీ కాలనీ అధ్యక్షుడు సత్తిరెడ్డికేసీఆర్ నగర్ అధ్యక్షుడు కే.స్వామి గాంధీనగర్ అధ్యక్షుడు మొగిలి లింగంశ్రీనగర్ కాలనీ అధ్యక్షుడు పెద్దిరాజు సందీప్ కుమార్ శాంతినగర్ కాలనీ అధ్యక్షుడు టి.నర్సింగరావు సత్య నగర్ కాలనీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి మేడ్చల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కిషోర్ కురుమ అధ్యక్షులు గోటికే సత్తయ్య



కోదండరామ ఆలయ మెంబెర్ మల్లయ్య,అభయ ఆంజనేయ దేవాలయ మెంబెర్ రఘు జనరల్ సెక్రటరీ బాలయ్య, కాంగ్రెస్ నాయకులు సంధ్య రాణి నామ్ రాజి రెడ్డి ఉపేందర్ రెడ్డి పూస సత్తాన్న భాస్కర్ అలీమ్ సుధాకర్ డేవిడ్ సంతు బుల్లెట్ అశోక్ మిట్టు సతీష్ గౌడ్ ముత్యాల జంగయ్య ముత్యాల బాబు శామ్యూల్ సీమ కండ్ల జంగయ్య విజయ్ అరుణ్ సాయి శ్రీనివాస్ గౌడ్ నరసింహ శాగ శ్రీధర్ కాషామల్లా శంకర్ ఖదీర్ పెంటయ్య యాదగిరి రెడ్డి ఉదయకుమార్ జంగా రెడ్డి రాంచందర్ నాగరాజు జి స్వామి శ్రీనివాస్ గౌడ్ కృష్ణ నాగమల్లయ్య శంకర్ గౌడ్ కృష్ణ వెంకటేష్ అంజయ్య రాము చింటు సలీం గౌతమ్ కిరణ్ అంబికా గాయత్రి మేంగా శోభ గీత బెజ్జం శోభా సువర్ణ, వాసవి హరీష్ రెడ్డి నరసింహ షబ్బీర్ ముస్తఫా పాషా గుముల అశోక్ భాను భాస్కర్ నాగ చారి ఒగ్గు సిద్దులు సురేష్ శ్రీకాంత్ రాజేష్ శివ తదితరులు పాల్గొన్నారు

# అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా







- జూపల్లి రమేష్‌శశికళ దంపతుల నామినేషన్లతో రాజకీయ వేడి
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ సిపిఎం నేతల మద్దతు

అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 30, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు సాగుతోంది. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యంత సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన నాయకులు జూపల్లి రమేష్, శశికళ దంపతులు రెండు వార్డులకు అధికారికంగా నామినేషన్లు దాఖలు చేయడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నామినేషన్ దాఖలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పార్టీ జెండాలు, నినాదాలతో నామినేషన్ కేంద్రం పరిసరాలు కాంగ్రెస్ మయం అయ్యాయి. "కాంగ్రెస్ జిందాబాద్'', "అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కావాలి" వంటి నినాదాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది. నామినేషన్ అనంతరం అశ్వారావుపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గుర్రాల చెరువు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, నివాస వీధుల గుండా సాగి ప్రజల దృష్టిని ఆకర్షించింది. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. డప్పులు, జెండాలు, నినాదాలతో పట్టణం రాజకీయ ఉత్సాహంతో మార్మోగింది. ఈ ర్యాలీలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థులకు అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్‌కు బహిరంగ మద్దతు ప్రకటించిన సిపిఎం నేతలు, కార్యకర్తలు కూడా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, "అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి బాట పట్టించాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి. అర్హత, అనుభవం ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తాం. జూపల్లి రమేష్, శశికళ దంపతులు ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకులు. వారి సేవా దృక్పథం అందరికీ తెలుసు,'' అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పేదల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. మున్సిపాలిటీలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధిదీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందని తెలిపారు. అభ్యర్థులు జూపల్లి రమేష్, శశికళ దంపతులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసి అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, సిపిఎం నేతలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతరలో టెంకాయ కొట్టకుండా అవమానించడం బాధాకరం..

- వీణవంక సర్పంచ్ దాసారపు సరోజన -రాజేంద్రప్రసాద్ ఆవేదన..



వీణవంక ప్రతినిధి, జనవరి 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా, గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో పాటుగా, వీణవంక గ్రామ సర్పంచిగా సమ్మక్క గద్దె మీద టెంకాయ కొట్టే ప్రయత్నంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం సరి కాదని, గ్రామ సర్పంచ్ గా టెంకాయ కొట్టకుండా పోలీసులు జాతర ప్రాంగణం నుండి వెళ్లగొట్టడం చాలా బాధాకరమని, వీణవంక గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన- రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్, మాజీ ఉపసర్పంచ్ భానుచందర్,వార్డు సభ్యులు శ్రీకాంత్, రాజు మాట్లాడుతూ.. వీణవంక గ్రామంలో ప్రజలు ఎందుకు ఉంటేనే మేము గెలవడం జరిగిందని, జాతర ఉత్సవాలలో పాలకవర్గానికి చోటు కల్పించ పోవడం అమానుషమని, దళిత సర్పంచును అవమానించడం జీర్ణించుకోలేకపోతున్నామని, గ్రామ మొదటి ప్రథమ పౌరులుగా ప్రతి సమావేశం లో, ప్రతి ఉత్సవంలో పాల్గొని హక్కు ఉంటుందని, వీణవంక సమ్మక్క సారలమ్మ ఉత్సవాలు నియంతృత్వ పాలనను గుర్తు చేస్తున్నాయని ఆవేదనను వ్యక్తపరిచారు.

## సంగారెడ్డి మూడో వార్డు బిజెపి అభ్యర్థిగా కొండాపురం జగన్



సంగారెడ్డి జనవరి 30 తెలంగాణ పత్రిక...

సంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆఖరి రోజు కావడంతో మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా మూడోవాడు కొండాపురం జగన్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చే నిధులను అలాగే రాష్ట్రం నుంచే వచ్చే నిధులను కలిపితే తెలంగాణ మొత్తం బాగుపడుతుందని తెలిపారు. ఇలాంటి అప్పుడు కాంగ్రెస్ చేస్తున్నటువంటి దేశద్రోహు పనులను ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్నటువంటి మున్సిపల్ ఎన్నికల్లో అంత లోతులో మాట్లాడకుండా చిన్న విషయంలోనే చెప్పగలుగుతున్నానని ఆయన తెలిపారు మా యొక్క వార్డులో వచ్చినటువంటి నిధులతో అన్ని సౌకర్యాలతో ముందడుగులో ఉందని ఆయన తెలియజేశారు. రసం ఏ వార్డులో ఉన్న ఆ వాడు విజేతలే ఆ యొక్క వార్డును చక్కదిద్దుకోవాలని ఆయన సూచించారు. బిజెపి ప్రభుత్వం ఇచ్చేటటువంటి నిధులతో ఆ యొక్క వార్డు పరిశుభ్రంగా అయితదని ఆయన స్పష్టంగా తెలియజేశారు. మీడియా ముందు మాట్లాడి మోడీ గారి ఇచ్చినటువంటి పథకాలే సరిపోతాయని తెలియజేశారు. ఇలాంటి అప్పుడు మూడో వార్డుగా అభ్యర్థిగా ఉన్నటువంటి నిన్ను గెలిపించవలసిందిగా అందరికీ నమస్కారం చేస్తున్నానని తెలిపారు.

# ఉత్సాహంగా ముగిసిన జగదంబమాత-సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం

**- భారీగా దర్శించుకున్న భక్తులు**

**సదాశివనగర్, జనవరి30(తెలంగాణ పత్రిక):**

జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజన సమాజం అన్ని రంగాల అభివృద్ధి చెందిందని సదాశివనగర్ మండలం యాచారం తాండ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ 37వ వార్షికోత్సవం ఉత్సవంగా ముగిసింది. మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఉత్సవాలో హోమాలు,పూజలు,శ్రీ రాజ రాజేశ్వర కళ్యాణ పూజలు నిర్వహించారు.ఉమ్మడి జిల్లాల నుండి భక్తులు భారీగా వచ్చి ఆలయాలను దర్శించుకున్నారు.ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.మూడు రోజులపాటు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు.చివరి రోజు ఆలయాలను మహ 'భోగ్ బండార్' నిర్వహించారు. యువతులు, మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక నృత్యాలు నిర్వహించారు.జగదంబమాత సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా తెలియజేశారని ఆలిండియా బంజారా సేవా సంఘం మాజీ అధ్యక్షులు బధ్యానాయక్ అన్నారు.బంజారాల దిశా దశాను హైందవ ధర్మ గొప్పతనాన్ని తెలియజేయడానికి జగదంబ మాత సేవాలాల్ మహారాజ్ కృషి



చేశారని ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్ పేర్కొన్నారు. జగదంబ మాత సేవాలాల్ మహారాజ్ అందరి ఆరాధ్య భగవంతుని ఆలయ పూజారి రమేష్ మహారాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంగ్యనాయక్,వైస్ చైర్మన్ లాల్ సింగ్ నాయక్,కార్యదర్శి పీర్సింగ్ నాయక్,సర్పంచులు గణేష్ నాయక్,ప్రమీలమోహన్ సింగ్,ప్రవీణ్ నాయక్, ప్రకాష్, తాండ సదర్ నాయక్ సంతోష్,లచ్చిరాం నాయక్,భాబ్యా నాయక్,శంకర్ నాయక్,సవాయిరాం,తాండ నాయకులు,కార్బరిలు,తాండ పెద్దలు పాల్గొన్నారు.

# 51వ డివిజన్‌లో తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం

**తెలంగాణ పత్రిక జనవరి 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం: స్థానిక 51వ డివిజన్ పరిధిలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమవీరభద్రం ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త వేర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ హాజర్రై, ఇంటింటా చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర ఎంతో కీలకమని, శుభ్రమైన నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఎస్ఐ మల్లయ్య, జవాన్ లక్ష్మినారాయణ, నగరదీపికలు పద్మ, రజిత,శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్స్ సావిత్రి, సుస్మిత, నాగమణి, అరుణ, కృష్ణవేణి, అంకమ్మ, జ్యోతి పాల్గొన్నారు. అలాగే డివిజన్ ప్రముఖులు శ్రీను, శరత్,రామనాథం,వసంత, వసంతలక్ష్మి ,సుజాత, వెంకన్న, గాంధీ, కృష్ణ మేస్త్రి, మల్లికార్జున్, రాయపాటి వీరభద్రం, లక్ష్మి



నారాయణ, సుధాకర్‌తో పాటు స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమ్మవార్ల ఆశీస్సులు తో అందరూ సుభక్షంగా ఉండాలి





**- అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఆత్మకూర్ :జనవరి 30, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామంలో కొలువుదీరిన వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను శుక్రవారం పరకాలశాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తల్లుల గద్దెల వద్ద మొక్కులు చెల్లించి పరకాల నియోజకవర్గ ప్రజలకు సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన దేవతల కృపతో పరకాల నియోజకవర్గం సుఖసంతోషాలతో, శాంతి భద్రతలతో విలసిల్లాలని, ప్రజలు మరింతగా అభివృద్ధి చెందుతూ సుభిక్షంగా జీవించాలని అమ్మలను మొక్కుకున్నట్లు తెలిపారు. అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది చేపట్టిన ఏర్పాట్లు అభినందనీయమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకున్నందుకు పోలీసు, రెవెన్యూ, వైద్య శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. జాతర సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని చేపట్టిన పారిశుధ్య, త్రాగునీరు, వైద్య సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల కష్టాలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సిఐ సంతోష్, జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, అక్కంపేట సర్పంచ్ బుద్ధం సాంబయ్య, నాయకులు బోరిగం స్వామి, ఆలయ పూజారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా క్రికెటర్లకు బంగారు భవిష్యత్తు





**తెలంగాణ పత్రిక జనవరి 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**

గెలుపోటములను పట్టించుకోకుండా ముందుకు సాగండి ఇందిరాగాంధీ జాతీయ మహిళా టి20 క్రికెట్ టోర్నీలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్రీడాకారులకు పౌష్టికాహార కిట్లు అందజేత ఖమ్మం:మన అమ్మాయిలు ఐసీసీ వరల్డ్ ఛాంపియన్ షిప్ గెలిచాక.. మహిళా క్రికెట్ కు మరింత ఆదరణ పెరిగిందని, బంగారు భవిష్యత్తు ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఇందిరాగాంధీ ఐదో జాతీయ సీనియర్ మహిళా టీ-20 క్రికెట్ టోర్నీని ప్రారంభించి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రికెటర్లకు పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ప్రతిభ కలిగిన వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి జరుగుతోందని, గెలుపోటములను పట్టించుకోకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పోటీలను విజయవంతంగా కొనసాగిస్తున్న నిర్వాహకులు ఎండి.మతిన్ ను ఎంపీ అభినందించారు. బ్యాట్ పట్టి.. జోష్ నింపి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. మహిళా క్రికెటర్లతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. బ్యాట్ పట్టి.. ఉత్సాహంగా ఆడి క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం నింపారు. సీఎం కప్ క్రీడా పోటీల సందర్శన, సింథటిక్ ట్రాక్ పనుల పరిశీలన సర్దార్ పటేల్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ పరిసరాల్లో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించారు. అలాగే.. స్టేడియంలో కొనసాగుతున్న సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించి.. నాణ్యతగా కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో..: జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తుమ్మా అప్పిరెడ్డి, పలువురు నాయకులు, క్రీడా అధికారులు, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ లెప్రసి అవగాహన కార్యక్రమం

**- జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు అవగాహన కార్యక్రమాలు**

**భిక్కనూరు జనవరి 30 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**




భిక్కనూరు పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో "స్పర్శ లేప్రసి" అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ క్రమంలో డాక్టర్ దివ్య మాట్లాడుతు మన జాతిపిత మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా సమాజంలో కుష్టు వ్యాధి వ్యతిరేక దినంగా జరుపుకున్నాం, సమాజంలో ఈ వ్యాధిగ్రస్తుల పట్ల ఏవిధమైన భేదాభిప్రాయాలు చూపమని కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి సాయ శక్తుల కృషి చేస్తామని ఆరోగ్య కార్యకర్తలందరూ ప్రతిజ్ఞ చేశారు, ఈ కుష్టు వ్యాధి అనేది నొప్పిలేని వ్యాధి కావడం వలన, సమాజంలో దాగి ఉన్న కేసులను కనుగొని వెంటనే చికిత్స అందించడం వలన అంగవైకల్యాన్ని అరికట్టవచ్చు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎండిటి,ని పూర్తిగా ఉచితంగా ఇవ్వబడును, లేప్రసి అనేది ఎండిటి మందులతో పూర్తిగా నయం అవుతుంది అని తెలిపారు.ఈ క్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, స్వామి, హరిత, సతీష్, యశోద, శ్యామల మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో 27 వాడు కౌన్సిలర్ గా నక్క మంజుల వైఫ్ ఆఫ్ నక్క నాగరాజుగౌడ్,




**సంగారెడ్డి జనవరి 30 తెలంగాణ పత్రిక న్యూస్**

చివరి రోజు అయినటువంటి 30వ తేదీన ఎన్నికల్లో బి ఆర్ ఎస్ తరఫున ఆయన ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది చిన్నచిన్న పనులు తప్ప ఇప్పటివరకు ఉన్నటువంటి చూసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అప్పుడు ప్రతి ప్రజలకు నమస్కరించి తెలియజేయునది ఏమనగా వాడు సభ్యురాలుగా మంజుల ముందంజలో ఉందని టిఆర్ఎస్ పార్టీ కూడా రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ జండా తెలంగాణలో ఎరుతుందని ఆయన భీమా వ్యక్తం చేశారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ కూడా బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ఎవరు ఎన్నికల్లో నిలబడ్డా గెలుస్తారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. మా యొక్క వార్డుల్లో అన్ని రోడ్లు వేపించాము చిన్నచిన్న మైనర్ పనులు ఉన్నాయి కానీ వాటిని కూడా వేయిస్తామని ఆయన తెలియజేశారు అందువలన అందరూ కలిసి బలపరిచినటువంటి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని తెలియజేశారు.

# భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజు గౌడ్





**సదాశివపేట, జనవరి 30, (తెలంగాణ పత్రిక)**

మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పట్లూరి రోజా నాగ రాజు గౌడ్ శుక్రవారం భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. లోపలి కోట హనుమాన్ మందిరం సమీపంలోని తన స్వగృహం నుంచి వందలాది మంది పార్టీ శ్రేణులు,వార్డు ప్రజలతో కలిసి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఆయన అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ ఉత్సాహంగా కొనసాగగా, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నినాదాలు మార్మోగాయి. వార్డు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని పట్లూరి రోజా నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

## అంగరంగ వైభవంగా గుర్రం పేటలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర లోమొక్కలు..!

– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 30 తెలంగాణ పత్రిక:



భూపాలపల్లి మండల పరిధిలోని గుర్రంపేటలో శుక్రవారం నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్కసారలమ్మ మిని మేడారం జాతరను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారం చెల్లించారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, పారిశుధ్యం, త్రాగు నీరు, వైద్య సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితర అధికారులు, ఆలయ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి



తెలంగాణ పత్రిక (జనవరి 30 )కొడకండ్ల :

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని ఆయన విగ్రహానికి సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, దేశ ప్రగతి పల్లెల సమగ్రాభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు .వ్యవసాయం సంస్కృతి ఆర్థిక, వ్యవస్థలకు పునాదులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మారపు బిక్షపతి, పసునూరి మధుసూదన్, ఏఎంసీ డైరెక్టర్లు, దేశ గాని నాగరాజు, వలబోజు రమేష్ వార్డు మెంబర్ వంశీ ,కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి వేడుకల్లో కూన శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 30:

జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండ డీసీసీ భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర అమోఘమని కొనియాడారు. గాంధీజీ భారతదేశానికి మాత్రమే కాక ప్రపంచానికి కూడా శాంతి, అహింసకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. అనంతరం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వోదయచరక సంఘటన కార్యక్రమాలలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయిని రాజేందర్, కె.ఆర్. నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రజా సమస్యల పై పోరాడే అభ్యర్థులను గెలిపించాలి సిపిఎం



సంగారెడ్డి జనవరి 30 తెలంగాణ పత్రిక.....

సంగారెడ్డిలో ప్రజా పోరాటాలు చేసి సిపిఎం అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేశం పిలుపునిచ్చారు. సంగారెడ్డి పట్టణంలో సిపిఎం అభ్యర్థులకు మద్దతుగా శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబ్బు, మద్యం పంచే నాయకులను ఓడించాలని ప్రజలకు సూచించారు. మద్యమాన్ని చూసి డబ్బును చూసి ఓటేస్తే జీవితకాలం మొత్తం నాశనమవుతుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి యాదగిరి కూడా పాల్గొన్నారు. అభివృద్ధి చెందాలంటే ప్రజా పోరాటాలు చేసే సిపిఎం అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని తెలియజేశారు డబ్బు మద్యం పంచే వారి కి ఓటు వేయడం చాలా తప్పు అని ఆయన తెలియజేశారు. ఎక్కడ ఉన్నా మనిషి పనులు చేసే ప్రతి వ్యక్తికి ఓటేసి గెలిపించాలని మల్లేశం తెలుగు చేశారు.

# అహింసా మార్గంలోనే తెలంగాణ సాధించిన నేత కెసిఆర్





– ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 30:

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మహాత్మా గాంధీ సూచించిన శాంతి, అహింస మార్గాల స్ఫూర్తితో 13 ఏళ్ల సుదీర్ఘ ప్రజాపోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా బాటలోనే దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా, అమెరికాలో మార్టిన్ లూథర్ కింగ్ వంటి నాయకులు ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించారని తెలిపారు. ప్రపంచమంతా గాంధీజీ చూపిన శాంతి, అహింస మార్గాలను అనుసరిస్తే మంచి ఫలితాలు సాధ్యమని, యువత ఆ విలువలను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## ముగిసిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు

ముధోల్: 30జనవరి(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మండల స్థాయి సీఎం కప్ పోటీలు శుక్రవారంతో ముగిసాయి. ఇటీవలే జరిగిన ఐదు క్లస్టర్ల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనను కనబరిచారు. మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలకు ముఖ్య అతిథులుగా సర్పంచ్ షబానా ఎజాజోద్దీన్, ఎంపీడీవో లవ కుమార్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకోని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీఎం కప్ పోటీల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కల్గిన ప్లేయర్లను వెలుగులోకి తీసుకొచ్చే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టోర్నీలు సందడిగా సాగుతున్నాయన్నారు. ఐదు క్రీడాంశాల్లో (అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్) పోటీలు జరిగాయి. దీంతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ తెలంగ్ రావు, ఆర్ఐ సత్య నారాయణ పటేల్,ఏం పీవో చంద్రశేఖర్, ఉప సర్పంచ్ కోరి లావణ్య-సాయినాథ్, ప్రధానోపాధ్యాయులు అమీర్ కుసురు, పిఈటి మచ్చగిరి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుడుకి ఘనంగా సన్మానం



భిక్కనూరు జనవరి 30 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామపంచాయతీ 9వవార్డు సభ్యుడు మట్టే రజినీకాంత్ రెడ్డికి కంచర్ల గ్రామ మహిళ సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతు గ్రామ అభివృద్ధి,మహిళ సంఘాల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు,ఈ క్రమంలో మహిళా సంఘాల అధ్యక్షులు రాజమణి, ఉపాధ్యక్షురాలు బాలమణి, కార్యదర్శి సత్యవ్వ, సిసి బాలచంద్రం, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సమస్యల పై పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

– పేదల గొంతు సిపిఎం కు అవకాశం ఇవ్వండి
– సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

సదాశివపేట, జనవరి 30, (తెలంగాణ పత్రిక)



సదాశివపేట్ మున్సిపాలిటీలో 21వ వార్డ్ నుండి సిపిఎం పార్టీ అభ్యర్థిగా యండీ ఖయ్యుశీ ను గెలిపించాలని,నిరంతరం ప్రజల కోసం పోరాడే ఎర్రజెండా బిడ్డలను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈ రోజు సిపిఎం పార్టీ కార్యకర్తలతో కలిసి సిపిఎం పార్టీ 21 వ వార్డ్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ సదాశివ పేట్ మున్సిపాలిటీలో గత అనేక సంవత్సరాల నుంచి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. పట్టణం లో నిరంతరం లౌకికవాద,వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా పని చేసింది సిపిఎం అన్నారు.పట్టణం లో ఇండ్లు, ఇండ్ల స్థలాలు,మంచినీటి కోసం పోరాటం చేసింది సిపిఎం అన్నారు. కందకం, రోడ్లు మురికి కాలువలు, హాస్పిటల్ వంటి సమస్యలు కోసం పోరాటం చేశామని అన్నారు.ఎన్నికలంటే కేవలం ధనం, మద్యం ప్రభావం పెరిగిందని అన్నారు. అది చర్చకు రాకుండా ప్రజల సమస్యలు ప్రజల మౌలిక వసతులు కల్పన ప్రధాన అజెండా ఉండే విధంగా ఎన్నికల ప్రచారం ఉండాలని భవిష్యత్తులో ఏర్పడబోయే పాలకవర్గాలు ప్రజా సమస్యలను పరిష్కరించాలంటే అందులో సిపిఎం అభ్యర్థుల ప్రాతినిధ్యం తప్పనిసరిగా ఉండాలని అలా ఉండే విధంగా సమాజంలోని అన్ని ప్రజాతంత్ర శక్తులు ఆలోచించి రానున్న ఎన్నికల్లో కులము, మతము , మద్యం , డబ్బు లాంటి వాటికి లొంగకుండా నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల్లో ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.సదాశివపేట్ మున్సిపాలిటీలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మౌలిక మౌలిక వసతుల కల్పన కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని సొంత ఇల్లు లేని పేదల కోసం ఇళ్ల స్థలాలు కోసం, భూమి లేని పేదల కోసం భూ పోరాటాలు నిర్వహించిందని ఆయన అన్నారు, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో సిపిఎం పార్టీ బలమైన నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం నర్సిములు,పార్టీ సదాశివపేట్ పార్టీ ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నాయకులు ఖయ్యుమ్, రమేష్ గౌడ్,అనిల్, ఏషోబు, భూషణం మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభ్యర్థుల ప్రకటనపై స్పష్టతనిచ్చిన మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 30(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంస్థలు మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు జహీరాబాద్ మరియు కోహిర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అభ్యర్థులను పార్టీ ఖరారు చేయలేదని, ఎవరికీ బి-ఫారాలు లేదా అధికారిక అనుమతులు ఇవ్వలేదని మంత్రి స్పష్టం చేశారు. పార్టీ ఇంచార్జ్ మంత్రి పీసీసీ అధ్యక్షులు డీసీసీ అధ్యక్షులు లేదా పీసీసీ ద్వారా ప్రత్యేకంగా అధికారం పొందిన వ్యక్తులు తప్ప, మరెవరూ అభ్యర్థుల జాబితాను ప్రకటించే అధికారం లేదని ఆయన పేర్కొన్నారు అభ్యర్థుల విషయంలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని త్వరలోనే అధికారిక వర్గాల ద్వారా అభ్యర్థుల జాబితా వెల్లడవుతుందని అంతవరకు ప్రజలు మరియు కార్యకర్తలు వేచి ఉండాలని ఆయన కోరారు. అనధికారికంగా అభ్యర్థుల పేర్లను ప్రకటించే వ్యక్తులపై లేదా సంస్థలపై నమ్మకం ఉంచవద్దని అటువంటి ప్రచారాలకు ఎలాంటి ప్రాతిపదిక లేదని మంత్రి అజారుద్దీన్ ఈ ప్రకటన ద్వారా తేల్చి చెప్పారు.



MOHAMMED AZHARUDDIN
Minister For Public Enterprises & Minorities Welfare
Government of Telangana

DATE :30.01.2026

PRESS NOTE

Subject: Clarification on Announcement of Municipal Candidates for Zaheerabad and Kohir Municipalities –Reg.

****

This is to inform the general public, media personnel, and all concerned parties that no individual or entity, other than the Incharge Minister, PCC President, DCC President, or persons explicitly authorized by the PCC, is empowered to announce or publish the list of candidates for the upcoming Municipal elections in Zaheerabad Municipality and Kohir Municipality.

As of date, no candidates have been finalized, authorized, or declared for the aforementioned municipalities. Any claims or publications to the contrary are unauthorized and without basis.

The public is requested to await official announcements from the designated authorities.

Thank you.

Mohammed Azharuddin
In charge Minister for Municipal Elections,
Zaheerabad, Parliamentary Constituency

# మేడారం జాతరలో భక్తుల కోలాహలం ఏర్పాట్ల పై సర్వత్రా హర్షం





ఏటూరునాగారం(మేడారం) జనవరి30 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ ఏడాది ప్రభుత్వం మరియు అధికారులు చేసిన అత్యుత్తమ ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**త్వరితగతిన దర్శనం:**

గత ఏళ్లతో పోలిస్తే ఈసారి దర్శనం చాలా వేగంగా జరుగుతోందని భక్తులు తెలిపారు. గతంలో 5-6 గంటలు పట్టే దర్శనం, ఈసారి కేవలం 2 గంటల్లోనే పూర్తవుతోందని మంచిర్యాల నుండి వచ్చిన భాను చందర్ దేవరకొండ దంపతులు పేర్కొన్నారు.

**మెరుగైన మౌలిక వసతులు :**

రోడ్ల విస్తరణ, రవాణా సౌకర్యాలు మరియు తాగునీటి ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులు కొనియాడారు. గోదావరిఖని నుండి వచ్చిన పుష్ప మాట్లాడుతూ, గతేడాది కంటే ఈ ఏడాది వసతులు ఎంతో బ్రహ్మాండంగా ఉన్నాయని తెలిపారు.

**పోలీస్ యంత్రాంగం సహకారం:**

ట్రాఫిక్ నియంత్రణ మరియు భక్తుల క్యూ లైన్ల నిర్వహణలో పోలీస్ యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని విజయవాడ నుండి వచ్చిన నిజాం మొహిద్దీన్ బృందం తెలిపింది.

**గ్రామీణ భక్తుల రాక:**

కాగజ్‌నగర్, బురదగూడ వంటి మారుమూల గ్రామాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 50 మందితో కలిసి బస్సులో వచ్చిన భక్తులు, జాతరలో తమకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని సంతోషం వ్యక్తం చేశారు. సమ్మక్క-సారలమ్మ తల్లులపై ఉన్న అచంచల విశ్వాసంతో ప్రతి రెండేళ్లకు ఒకసారి వస్తున్నామని, ఈసారి దర్శన ఏర్పాట్లు మరియు శుభ్రత విషయంలో తీసుకున్న జాగ్రత్తలు తమకు ఎంతో తృప్తినిచ్చాయని భక్తులు ముక్తకంఠంతో చాటుతున్నారు.

# గాంధీ ఆశయ సాధన కోసం యువత పనిచేయాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం జనవరి 30 (తెలంగాణ పత్రిక)

గాంధీ ఆశయ సాధన కోసం నేటి యువత పనిచేయాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ యువతను కోరారు.శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని గాంధీ పార్క్ నందు గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలేచి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలలపై డాక్టర్ హరినాథ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు,దున్నా లింగయ్య,బాణాల సతీష్ కుమార్,కాసాని మాదవి గోపినాథ్, నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,చిల్లంచర్ల సత్యనారాయణ, బెల్లంకొండ సత్యనారాయణ, యలక రామిరెడ్డి,గుండు విజయరామారావు,దాసరి శ్రీనివాస్,పల్లపు నాగేశ్వరరావు,కాసాని శివకృష్ణ,కొండా వెంకన్న,షేక్ జలీల్,కత్తి విజయ్,మౌలాన, శ్రీరాముల శ్రీను,యలక సంజీవరెడ్డి,షేక్ జలాలుద్దీన్,మన్నెం వెంకటరెడ్డి,కన్నీబోయిన కిషోర్,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# 35వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ గా నామినేషన్ దాఖలు చేసిన నాగుల సంధ్య రాణి



తెలంగాణ దినపత్రిక జనవరి 30: బోధన్ మండలం:

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 35 వార్డ్ కౌన్సిలర్ గా నాగుల సంధ్య రాణి,రవిశంకర్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తో కలిసి స్థానిక జూనియర్ కళాశాల కేంద్రంలోని ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాను. ప్రజల మౌలిక సదుపాయాల కల్పన, సమస్యల పరిష్కారమే నా లక్ష్యం అని అన్నారు. వార్డు అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పేర్కొంటూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని వార్డు ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గేలిపించాలని కోరారు. వార్డు ప్రజల్లో ఒకరిగా, మీ బిడ్డగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు, ప్రోత్సాహం తనలో మరింత ఉత్సాహాన్ని నింపుతు న్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రముఖులు







ఏటూరునాగారం(మేడారం) జనవరి30 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పలు ప్రముఖులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ కుటుంబ సమేతంగా అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఎంపీ బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్, భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ మేడారం జాతరను సందర్శించి అమ్మవారు దర్శనం చేసుకున్నారు. పొలిటికల్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురాం, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా అమ్మ వార్లకు మొక్కులు చెల్లించారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ వుమెన్ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ కు గద్దల వద్ద జరిగిన నూతన కట్టడాలు అభివృద్ధి గురించి అందులోని విశేషాలు గురించి మంత్రి సీతక్క వివరించారు.

## అంగరంగ వైభవంగా గుర్రంపేటలో జరిగే మినీ మేడారం జాతర సందర్శన..!

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జనవరి 30 తెలంగాణ పత్రిక

భూపాలపల్లి మండల పరిధిలోని గుర్రంపేటలో శుక్రవారం నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్కసారలమ్మ మిని మేడారం జాతరను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారం చెల్లించారు.జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, పారిశుధ్యం, త్రాగునీరు, వైద్య సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితర అధికారులు, ఆలయ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ దేవతలకు భక్తుల మొక్కులు



ముధోల్:30జనవరి(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తాండలో ప్రసిద్ధి గాంచిన సమ్మక్క-సారలమ్మల జాతర భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగుతుంది. దీంతో జాతరకు మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సమ్మక్క- సారలమ్మ దర్శించుకొని మొక్కులను చెల్లించుకుంటున్నారు. మూడవరోజు అమ్మవార్లు వనం నుండి గద్దెల పైకి రావడంజరిగింది. భక్తులు నిలువెత్తు (బంగారం) బెల్లం తూకంలో చేసి కోరిన మొక్కులను తీర్చుకుంటున్నారు. అదేవిధంగా ఓడి బియ్యం, మేకలు, కోళ్లతో బలి చేస్తున్నారు.ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ సందర్భంగా దేవా దాయ స్థా పకులు రేణుకమ్మ బోనాలను సమర్పించి దేవాలయ ధర్మకర్త జాదవ్ సతీష్ కుమార్ అమ్మవార్లకు పూజలు నిర్వ హించారు. ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిచే బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

## ప్రజలందరూ సమానత్వంతో మెలగాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



నడిగూడెం జనవరి 30 (తెలంగాణ పత్రిక)

గ్రామ ప్రజలందరూ సమానత్వంతో మెలగాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సివిల్స్ రైట్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగించవద్దని, కులమతలకు అతీతంగా అందరూ ఒకటేనని భావనతో మెలగాలని కోరారు. ఎస్సై జి అజయ్ కుమార్ మాట్లాడుతూ పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు గోపాలరావు, మల్సుర్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జిపిఓ కోటయ్య,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా,కాసాని మాదవి గోపినాద్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,గుండు విజయరామారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు,ఫీల్డ్ అసిస్టెంట్, వివో, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజకీయ కక్ష్య సాదింపు చర్యలో భాగంగానే కేసీఆర్ కు నోటీసులు ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 30(తెలంగాణ పత్రిక)



తెలంగాణ సాధించిన నాయకుడికి నోటీసులు ఇవ్వడం దుర్మార్గపు చర్య కేసీఆర్ జోలికి వస్తే తెలంగాణ ప్రజలు తిరగబడతారు రేవంత్ రెడ్డికి పాలన చేతగాక ప్రతిపక్ష నాయకులకు నోటీసులు,రేవంత్ రెడ్డివి చిల్లర రాజకీయాలు కేసులు తప్ప మరొకటి తెల్వదు కేసీఆర్ పై బురద జల్లేందుకే రేవంత్ సర్కార్ ఇంతటి దుర్మార్గపు ఆలోచన కేసీఆర్ కు నోటీసులు అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించినట్టే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తు ప్రజల దృష్టి మళ్లించేందుకు సిట్ డ్రామ కాంగ్రెస్ రాజకీయ కక్ష సాధింపులకు పరాకాష్ట ఎన్ని నోటీసులు ఇచ్చిన బిఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము

## 11వ వార్డు సంగారెడ్డి కృష్ణారెడ్డి బి.ఆర్. ఎస్ పార్టీ నుండి మున్సిపల్ ఎన్నికల్లో బీఫారం దాఖలు చేయడం జరిగినది



సంగారెడ్డి జనవరి 30 తెలంగాణ పత్రిక న్యూస్..

సంగారెడ్డి మున్సిపల్ పరిధిలోని పోతిరెడ్డిపల్లి పరిధిలో 11 వ వార్డు నుంచి జనరల్ రావడంతో కృష్ణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుంచి బిఫామ్ దాఖలు చేశారు. మున్సిపల్ ఆఫీసులో దాఖలు చేయడం జరిగినది అందువల్ల ప్రజలందరూ కలిసి బీహార్ చేసిన అభివృద్ధి పనులను తలుచుకొని నన్ను గెలిపించగలరని ఆయన కోరడం జరిగినది. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా బంగారు భారతదేశం గా మార్చిన కేసీఆర్ను మర్చి అబద్ధాలు చెప్పి మనిషిని గెలిపించి ప్రజల మోసపోయారని ఇప్పుడైనా ప్రజలు తెలుసుకొని బిఆర్ఎస్ వాటినుండి ఎవలు ప్రమోట్ చేసిన గెలిపించాలని ఆయన కోరడం జరిగినది. ఆయన చేసిన పనులు చెప్పుకుంటూ పోతే చాలా ఉంటాయి కానీ కొంచెమే కనిపిస్తుంది. అందులో ఉండేది చాలా పెద్దగా అర్థం చేసుకునే వాళ్ళు ఉండాలి లేదనుకుంటే ఈ చిల్లర మాటలు మాట్లాడి సీఎంను ఎందుకు పెట్టుకోవాలి అని ఆయన తెలియజేశారు. ఇలాంటి అప్పుడు ప్రతి మున్సిపల్ ఆఫీసులో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలని ఆయన కోరడం జరిగినది.

## జాతిపితకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 30 తెలంగాణ పత్రిక

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్కులో ఉన్న మహాత్మాగాంధీ కాంస్య విగ్రహానికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ దేశానికి అందించిన అపూర్వ సేవలను ఆయన స్మరించుకున్నారు. భవిష్యత్ తరాలకు గాంధీజీ ఆదర్శాలు అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్మాగాంధీ విగ్రహాలను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో పాటు పట్టణ ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసే నాయకుడు మిండా హరి ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 30, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పదవ వార్డులో విస్తృతంగా పర్యటించారు ఈ సందర్భంగా పదవ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మిండా హరిబాబు ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడే మిండా హరిబాబు ని తెలిపారు.

## వడ్డేపల్లి మున్సిపాలిటీలో శీనన్న ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30/01/26



వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్ర మైన 1వ వార్డ్ పైపాడ్ అభ్యర్థిగా వడ్డేపల్లి శీనన్న & మధుసూదన్ రెడ్డి మద్దతు దారుడు గోపాల్ సతీమణి పావని, 4వ వార్డ్ ఇంద్రనగర్ అభ్యర్థిగా నాయకి ధర్మ రెడ్డి భార్య మంజుల, 8వ వార్డ్ అభ్యర్థిగా నంబి నాగరాజు సతీమణి జయశ్రీ అధికారికంగా నామినేషన్ లు వేశారు.

# గాంధీకి నివాళులర్పించిన కొలను హన్మంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 30:

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల విలేజ్ పరిధిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డా. ఆ.బి.జె. జేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్. పండరి రావు, సొమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి. శివకుమార్, ఎం.డి. లాయక్, ఎం.డి. జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలప్ప, రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్, ఆకుల హరికిరణ్, డి. నాగిరెడ్డి, కరణ్,



చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్, పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి. అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్. లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి. దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య.

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 30 (తెలంగాణ పత్రిక)

జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శక వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పూర్తి బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సూచించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఏఈఓలు, తహసీల్దార్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు (ఎఫ్ఎస్‌టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీములు (ఎస్ఎస్‌టీ), వీడియో సర్వైలెన్స్ టీములు (విఎస్‌టీ),వీడియో వ్యూయింగ్ టీములు (వివీటీ)లతో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు 8, స్టాటిక్ సర్వైలెన్స్ టీములు 8, వీడియో సర్వైలెన్స్ మరియు వీడియో వ్యూయింగ్ టీములు, జీఎస్టీ అధికారులు 8 మంది, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్లు (ఏఈఓలు)10 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను కట్టుదిట్టం గా అమలు చేస్తూ, ఎక్కడైనా నిబంధనల



ఉల్లంఘన జరిగితే తక్షణమే చర్యలు తీసుకునే విధంగా అన్ని బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ, అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కఠిన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, బహుమతులు తదితర ప్రలోభకర అంశాల పంపిణీని అడ్డుకునేందుకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు, ప్రచార సామగ్రి, ర్యాలీలు, సభలు, పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం వంటి అన్ని అంశాలపై సమగ్ర అవగాహనతో పర్యవేక్షణ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఖర్చును ఖచ్చితంగా నమోదు చేసి, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం



ఖర్చుల ఖాతాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అన్ని బృందాలు ప్రతిరోజూ నిర్వహించిన తనిఖీలు, స్వాధీనాలు, నమోదైన కేసులు తదితర వివరాలతో కూడిన రోజువారీ నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని, చేపట్టిన ప్రతి చర్యను ఖచ్చితంగా నమోదు చేసి స్వాధీనాల వివరాలను అధికారిక రికార్డుల్లో పొందుపరచాలని ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎటువంటి చిన్న నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎన్నికల నిర్వహణకు నియమిత వివిధ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆధునిక వాస్తవిక కల్పన నవల

- గీతం కీలకోపన్యాసంలో పేర్కొన్న జేఎన్ యూ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 30 తెలంగాణ పత్రిక

భారతీయ నవల, సామాజిక వాస్తవికత, సామూహిక అనుభవంతో వేళ్లానుకుందని, ముఖ్యంగా ఆధునిక వాస్తవిక కల్పనగా న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిలో శుక్రవారం ఆయన కీలకోపన్యాసం చేశారు. సాహిత్యం అనే భావనను ఒక పరిమిత అభ్యాసంగా పేర్కొంటూ, ఇది స్థిర నిర్వచనాలను నిరోధించి, ఉన్నత వర్గాల మధ్య ఉంటుందని అన్నారు. సాహిత్యం గత శతాబ్దంన్నర కాలంలో పరిణామం



చెందుతూ, ప్రజాక్షేత్ర విశ్వాసంపై ఆధారపడి, అనామక పాఠకులను ఉద్దేశించిందని చెప్పారు. భౌతిక, సామాజిక, సౌందర్యేతర పరిస్థితుల ద్వారా రూపొందించిన ఆధునిక నిర్మాణంగా ఇది ఉద్భవించిందన్నారు. సాహిత్యం యొక్క ఈ అవగాహన సమకాలీన కాలంలో గణనీయమైన పరివర్తనకు గురవుతోందని స్పష్టీకరించారు. మలయాళ సాహిత్యంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, ముఖ్యంగా సి.అయ్యప్పన్, దళిత రచయిత రచనలను ఆయన ప్రస్తావించారు. 'పగటిపూట', 'రాత్రిపూట' కథనాల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. ఈ రచనలు కేరళలో, ముఖ్యంగా కుట్టనాడ్ వంటి ప్రాంతాలలో కుల అణచివేత, సౌందర్య బానిసత్వం, సామాజిక బాధల చరిత్రలను ఎలా ప్రేరేపిస్తాయో ప్రొఫెసర్ కుమార్ వివరించారు. ఈ కథనాలు సమూహం యొక్క పరిశుభ్రమైన, లేదా జాతిపరమైన ప్రాతినిధ్యాలను ఎలా ప్రతిఘటిస్తాయో, సమ్మిళితత్వం, సామాజిక ఊహ యొక్క ఆధిపత్య భావనలను సవాలు చేసే సంక్లిష్టమైన, మూర్తీభవించిన సామాజిక అనుభవాలను ఎలా ఎలుగెత్తి చాటుతాయో విశ్లేషించారు. తొలుత, డాక్టర్ జోమీ అబ్రహం, అతిథిని పరిచయంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ వివరణతో ముగిసింది. జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ ధరు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రశ్నించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## జంగారాయి గ్రామంలో జాతర ఉత్సవాలకు ముస్తాబైన అమ్మవారి ఆలయం

- ఆదివారం ప్రారంభంకారున్న జాతరకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని విజ్ఞప్తి చేసిన సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి 30 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో ఫిబ్రవరి 1 నుంచి 3 తారీకు వరకు పెద్దమ్మ పాపమ్మ ఆలయ 11వ వార్షికోత్సవ సందర్భంగా జాతర ఉత్సవాలు జరుగుతుందని మొదటిరోజు అమ్మవారికి అలంకరణ తదితర కార్యక్రమాలు హోమ పూజలు, అన్నదాన కార్యక్రమాలు రెండవ రోజు ఉదయం అమ్మవారికి అభిషేక పూజలు, సాయంత్రం బోనాల ఊరేగింపు తదితర కార్యక్రమాలు మూడవరోజు ఉదయం అమ్మవార్లకు అభిషేక పూజలు, ఒడిబియ్యం సమర్పణ, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. మూడు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని మనవి. హోమ పూజలో కూర్చోవాలని కోరుతున్నాను. గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం



జిల్లా అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 30

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగటానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లో సోహన్ అకాడమీ విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన "మీట్ ద కలెక్టర్" కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా వారి చుట్టూ ఉండే అనేక రకాల సమస్యలకు సాంకేతికత ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని, ఆ పరిష్కారాలు ఆచరణ యోగ్యంగా ఉండి ఎవరైనా స్వల్ప పెట్టుబడితో తయారు చేసుకునే విధంగా ఉండాలని సూచించారు. ఇలా తయారు చేసే క్రమంలోనే శాస్త్రవేత్తలు ఆవిర్భవిస్తారని, వారే దేశ ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపగలుగుతారని పిల్లలకు ఉద్బోధించారు. పిల్లలు తయారు చేసిన వివిధ రకాల రోబోటిక్ ఎగ్జిబిట్లను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. రైతులు పంటలు పండించడానికి ఎదుర్కొనే సమస్యలు, ఇళ్లలో కోతుల సమస్యలు, దొంగల నుండి ఇంటిని రక్షించుకోవడానికే అవసర






మైన వ్యవస్థలు, ఇటువంటి నిత్య జీవిత సమస్యలకు ఆచరణ యోగ్యమైన పరిష్కారాలు కనుగొనాలని పిల్లలకు తెలిపారు. సోహన్ అకాడమీ వారు జిల్లాలోని గుర్తించిన 13 పీఎం పాఠశాలల్లో వర్క్ షాప్‌లు నిర్వహించి పిల్లలకు రోబోటిక్స్ పై అవగాహన కల్పించడం నిజంగా అభినందనీయమని అన్నారు. సోహన్ అకాడమీ డైరెక్టర్ సహదేవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 32 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశామని, కానీ భద్రాద్రి జిల్లాలో లభించిన ఆదరణ ఏ జిల్లాలోనూ లభించలేదని దీనికి కారణమైన కలెక్టర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకంలో భాగంగా పీఎం పాఠశాలలకు అందించిన పరికరాలను ఎలా వినియోగించాలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు కూడా అవగాహన కల్పించిన సోహన్ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజ శేఖర్, సమ్మేళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, సోహన్ అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ సహదేవ్, వారి బృందం తో పాటు ఎన్నిక చేసిన 13 పీఎం శ్రీ పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి,నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన

– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 30

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, అభ్యర్థులు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. గుంపులు గుంపులుగా రావడం,





నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా పాఠశాల గ్రంథాలయ పుస్తకాల కొరకు విరాళం

కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 30

ఈరోజు బొమ్మెన ప్రాథమిక పాఠశాల లో ఒకటవ తరగతి చదువుతున్న పొడేటి అర్జున్ – వనజ గార్ల కుమారుడు అఖిర నందన్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు పాఠశాలలోని విద్యార్థులందరికీ రుచి కరమైన భోజనాన్ని అందించి తోటి విద్యార్థుల మధ్య పాఠశాలలో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం జరిగింది. అలాగే ఇటీవల సర్పంచ్ ఇచ్చిన పిలుపు "కేకు వద్దు – పుస్తకం ముద్దు" మేరకు తన పుట్టిన రోజును పురస్కరించుకొని పాఠశాల గ్రంథాలయ పుస్తకాల కొరకు 1,116=00 విరాళంగా అందించడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించి వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొంత మంది ముందుకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి రవి, రమేష్,



ఉపాధ్యాయులు సాయిరెడ్డి, శివకుమార్, ప్రశాంత్, శిరీష, శ్రావణి రాజేశ్వరి, సౌమిక తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరు ఫార్మా ఉద్యమం పై నీలిమేఘాలు..

– ప్రజాప్రతినిధుల 'మౌనం' వెనుక మర్మమేంటి?

భిక్కనూరు జనవరి 30 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండలంలో"మా ఊరికి పరిశ్రమలు వద్దు.. మా ప్రాణాలు తీసే కాలుష్యం వద్దు"అంటూ 18 గ్రామాల రైతులు,యువకులు,ప్రజలు జనవరి 07 ప్రజాభిప్రాయ సేకరణలో నిర్మాణానికి వ్యతిరేకంగా జరిగిన ప్రజాభిప్రాయం ఇప్పుడు నత్త నడకన సాగుతుంది అని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు,

మొదట్లో ఉప్పెనలా ఎగిసిపడిన భిక్కనూరు ప్రజా పోరాటం ఇప్పుడు దిశానిర్దేశం లేని స్థితికి చేరుకుందా? స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చిన ప్రజల వెనుక మేమంతా ఉన్నామంటూ భరోసా ఇచ్చిన నాయకులు.. ఇప్పుడు ముఖం చాటేస్తున్నారా? ప్రస్తుతం భిక్కనూరు మండలంలో సామాన్య ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రధాన ప్రశ్నలివే. పరిశ్రమల ఏర్పాటుపై మొదలైన ఈ ఉద్యమం,ఇప్పుడు రాజకీయ వ్యూహాల మధ్య చిక్కుకున్నట్లు కనిపిస్తోంది.

**ఉప్పెనలా మొదలై.. ఉదాసీనంగా మారి..**

పరిశ్రమల స్థాపనతో తమ భూములు,పర్యావరణం దెబ్బతింటాయని భిక్కనూరు మండల ప్రజలు స్వచ్ఛందంగా పోరాటానికి నాంది పలికారు. ఆ సమయంలో ప్రజల వద్దకు వచ్చి, "మీ కోసం ఏదైనా చేస్తాం.. మీ వెంటే ఉంటాం" అని హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు, నూతన పాలక వర్గాలు ఏర్పాటు కాగానే స్వరం తగ్గించడం గమనార్హం. నాడు గర్జించిన గొంతులు నేడు ఎందుకు మూగబోయాయనేది మిస్టరీగా మారింది.

**తీర్మానాల పై వెనకడుగు ఎందుకు?**

గ్రామ గ్రామాన ఏకగ్రీవ తీర్మానాలు చేసి,జిల్లా యంత్రాంగానికి సమర్పిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన పాలక వర్గాలు ఇప్పుడు వెనకడుగు వేయడం వెనుక ఉన్న బలమైన శక్తులు ఎవరు? ఒక్క తీర్మానం చేసి కలెక్టర్‌కు ఇవ్వడానికి ఉన్న అడ్డంకి ఏమిటి? ప్రజల ప్రయోజనం కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యమయ్యాయా?

తీర్మానాలపై కమ్ముకున్న ఈ 'నీలిమేఘాలు' ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాయా?

**చాపకింద నీరులా.. పరిశ్రమల పని!**

ఒకవైపు నాయకులు మౌనం వహిస్తుంటే, మరోవైపు సంబంధిత పరిశ్రమల




యాజమాన్యాలు చాపకింద నీరులా తమ పనులను చక్కబెట్టుకుంటున్నాయి.ప్రజల ఉద్యమం నీరుగారిపోయేలా లోలోపల చక్రం తిప్పుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ప్రజలు ప్రశ్నించే లోపే పనులు పూర్తి చేయాలనే వ్యూహం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది.

**ప్రశ్నించే గొంతులకు ఏమైంది?**

నాడు మండల కేంద్రం ప్రజాభిప్రాయ సేకరణలో కదం తొక్కిన నాయకుల మౌనం ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రజల ఆవేశాన్ని తమ రాజకీయ ఎదుగుదలకు వాడుకున్నారా? లేక పైస్థాయి ఒత్తిళ్లకు తలొగ్గారా? అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు తమ వైఖరిని స్పష్టం చేయకపోతే,రాబోయే రోజుల్లో ప్రజలే స్వయంగా తమ భవిష్యత్తు కోసం మరో పోరాటానికి సిద్ధమయ్యే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా మౌనం వీడి, ప్రజల పక్షాన నిలబడి తీర్మానాలు చేస్తారా లేక కాలయాపన చేస్తూ పరిశ్రమలకే సహకరిస్తారా అన్నది వేచి చూడాలి.

# బహుమతులు అందజేత



పాపన్నపేట, ప్రతినిధి జనవరి 30 : (తెలంగాణ పత్రిక)

సీఎం కప్ పోటీల్లో భాగంగా పాపన్నపేట మండల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మహిళా విభాగం లో పాపన్నపేట, పురుష విభాగం లో యూసుఫ్ పేట విజేతలుగా నిలిచారు. క్రీడాకారులకు ఎంపీడీవో విష్ణువర్ధన్, తహసీల్దార్ సతీష్ కుమార్, పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ చేతుల మీదుగా వారికీ బహుమతులు ప్రధానం చేశారు.ఈసందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ సద్దామ్ హుస్సేన్,మాజీ ఉప సర్పంచ్ ఎండి ఖలీమ్ మియా,పీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డు కౌన్సిలర్ గా ప్రజలు ఆశీర్వదించాలి బోజ్జ మౌనిక పరశురాం

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 30

23వ వార్డు కౌన్సిలర్‌గా పోటి చేస్తున్న తనకు వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని బీజేపీ పార్టీ నాయకులు బోజ్జ మౌనిక పరశురాంఅన్నారు. శుక్రవారం నాడు 23వ వార్డు బిజెపి పార్టీ అభ్యర్థిగా బొజ్జ మౌనిక పరశురాం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యావంతురాలైన నేను 23 వ వార్డు లో తాను కౌన్సిలర్ గా ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ఎవరికి ఆపద వచ్చినా తన వంతు సహాయం చేస్తానని చెప్పారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి వార్డు ప్రజలు గెలిపించాలని కోరుతున్నాం.వార్డు ప్రజలు ఆశీర్వదించి ఈసారి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



## జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో ముగిసిన నామినేషన్ల పర్వం




జహీరాబాద్ ప్రతినిధి జనవరి 30(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. చివరి రోజు కావడంతో పలు పార్టీల అభ్యర్థులు స్వతంత్రులు భారీ ర్యాలీలు బాజాభజంత్రీలతో మున్సిపల్ కార్యాలయానికి తరలివచ్చారు. అభ్యర్థుల మద్దతుదారులతో పరిసర ప్రాంతాలన్నీ కోలాహలంగా మారాయి. పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో పట్టణంలో ప్రచార పర్వం ఊపందుకోనుందిద

## నూతన వంగడాల పై రబీంద్ర విద్యార్థులకు అవగాహన




ముధోల్:30జనవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రబీంద్ర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు నూతన వంగడాలపై శాస్త్రవేత్త దినేష్ అవగాహన కల్పించారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని వ్యవసాయ పరిశోధన స్థానాన్ని క్షేత్రస్థాయిలో రబీంద్రపాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త దినేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆధునిక కాలంలో వ్యవసాయ పద్ధతులు, చీడపీడల నివారణ, వృత్తిక క్రమ క్రియ గురించి, నేల కోతకు ఎలా గురవుతుందని దానిపై వివరించారు. అనంత రం పాఠశాల ప్రిన్సిపాల్ అసం వార్ సాయినాథ్ మాట్లాడు తూ వ్యవసాయం అంటే గొప్పదని ప్రపంచానికి ఆహారా న్ని అందించేది వ్యవసాయం ద్వారానేనని తెలియజేశారు. ఆరుగాలం శ్రమించి పంటల ను పండించి ప్రపంచాన్ని వెన్నుముకగా రైతన్న ఉంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి గంగాధర్, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు రాజేందర్, మాధవి,విద్యార్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ చేరికలు



జహీరాబాద్ ప్రతినిధి జనవరి 30(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని పాత 23వ వతన్ భాగ్ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ మేరాజ్ ఉన్నాసా బేగం కో ఆప్షన్ మెంబర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ నాయకులు మోయిన్‌తో పాటు పలువురు మహిళా నాయకులు తమ సొంత రాజకీయ గూటి అయిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో తిరిగి చేరారు ఈ సందర్భంగా నిర్వహించిన చేరికల కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమక్షంలో కాంగ్రెస్ నాయకులు గులాబీ కండువాలు కప్పుకొని అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలోకి ప్రవేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాటం చేస్తూ, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తుతూ ముందుకు సాగుతుండటమే తమ చేరికలకు ప్రధాన కారణమని నాయకులు తెలిపారు. జహీరాబాద్ పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్రను మరింత బలోపేతం చేయనున్నట్లు వారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సిరికొండలో తగ్గు ముఖం పట్టిన. డయేరియా

– పి హెచ్ సి డాక్టర్ భవాని



మోతె , జనవరి 30 తెలంగాణ పత్రిక

శుక్రవారం మెడికల్ క్యాంపు తో రోగులకు చికిత్స అందిస్తున్నట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భవాని డాక్టర్ బిందు లు తెలిపారు గడిసిన మూడు రోజులు మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో డయేరియా కారణంతో సుమారు 82 మంది కలుషితం అయిన నీటిని త్రాగిన కారణంగా డయేరియా బారిన పడి చికిత్స పొందుతూన్నారని గ్రామంలో త్రాగు నీటి పైపు లైన్ల లికేజి ల ద్వారా నీటి కాలుష్యం అరిగే అవకాశం ఉన్నదని సుమారు తొమ్మిది చోట్ల గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టినట్లు చెప్పారు మెడికల్ క్యాంపు ను జిల్లా అంటువ్యాదుల నిర్మూలన అధికారి డాక్టర్ సతీష్ సందర్శించి పరిస్థితుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ నెల 28 న 11 మంది అనారోగ్యానికి గురి కాగా 29న 7మంది 30న 11 మంది అనారోగ్యానికి గురి కాగా మండల వైద్యా సిబ్బంది చికిత్స అందించడం జరుగుతుందని త్రాగు నీటి నమూనాలు ల్యాబ్ కు పంపమని ఇంకా రిపోర్ట్ వివరాలు అందలేదని తెలిపారు ఈ కార్యక్రమం లొ సర్పంచ్ బొర్ర వెంకటేష్ గ్రామ కార్యదర్శి భూ లక్ష్మి హెల్త్ సూపర్ వైజర్ బి పద్మ హెల్త్ అసిస్టెంట్ రవి కుమార్ శ్రీనివాస్ రెడ్డి ఏ యన్ యం విజయ లక్ష్మి జయసుధ ఆశ కార్యకర్తలు స్వాతి గురు లక్ష్మి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో

తెలంగాణ పత్రిక సిరిసిల్ల క్రైమ్



సిరిసిల్ల మండలం, రగుడు వద్ద ఉన్న ఎస్ ఎస్ టి బృందం చెక్‌పోస్ట్ లో వాహన తనిఖీలు నిర్వహించగా, ఈ సందర్భంగా టీజీ 23 ఏ 1524 నంబర్ గల కారును పోలీస్ బృందం ఆపి తనిఖీ చేయగా, కార్ డ్రైవర్/యజమాని గణాచారి సాంభాషివ్, తండ్రి శంకరయ్య, నివాసం ఇంటి నం. 6-3-65, మార్కెట్ రోడ్, వేములవాడ పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లా గల వ్యక్తి, తన కారులో లెక్కలలో లేని. అనుమానాస్పదమైన నగదు రూ. 20,00,000/- రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే తీసుకెళ్తున్నట్లు గుర్తించబడినది.ఆ నగదు మొత్తాన్ని ఎన్నికల నిబంధనలు చట్టపరమైన విధానాల ప్రకారం, ఎస్ఎస్టి బృంద ఇన్‌చార్జ్ జి. ఆనంద్, ఏపీఆర్ఓ సమక్షంలో, మధ్యవర్తుల పంచనామా సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకోవడమైనది. ఆ నగదు యొక్క మూలం ఉపయోగ ఉద్దేశ్యం తెలుసుకునేందుకు తదుపరి విచారణ దర్యాప్తు కొనసాగుతోంది. అని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణ తెలిపారు.

## కామారెడ్డి మున్సిపాలిటీలో జనసేన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సరిత మానేకర్

కామారెడ్డి టౌన్, జనవరి 30, ( తెలంగాణ పత్రికా )



రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి మున్సిపాలిటీ వార్డు నెం. 26 నుండి జనసేన పార్టీ అభ్యర్థిగా సరిత మానేకర్ గురువారం విజయవంతంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమం జనసేన పార్టీ ముఖ్య నాయకులు మచ్చా సుధాకర్ గారు ఆధ్వర్యంలో ప్రశాంతంగా, ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సరిత మానేకర్‌కు తమ మద్దతును ప్రకటించారు. అర్హత కలిగిన వ్యక్తిగా, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో ముందుకు వచ్చిన సరిత మానేకర్ నామినేషన్ సందర్భంగా జనసేన పార్టీ గడ్డిమట్ట స్థాయి నుంచి ప్రజలతో బలమైన అనుబంధం కలిగిన పార్టీగా తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, నేరుగా ప్రజల మధ్య ఉండే పార్టీగా జనసేనకు విశేష ఆదరణ లభిస్తోంది. వార్డు నెం. 26లో జనసేన పార్టీకి లభిస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉండటంతో పాటు, వ్యక్తిగతంగా సరిత మానేకర్‌కు స్థానిక ఓటర్ల నుంచి వస్తున్న మద్దతు, ఆదరణ గమనార్హమని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, మహిళలు మరియు యువత సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తామని సరిత మానేకర్ ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వార్డు ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తామని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత

– సకాలంలో రక్తాన్ని అందజేసిన ఐవిఎఫ్ యువజన విభాగం

కామారెడ్డి, జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ ప్రైవేట్ వైద్యశాలలో లింగమ్మకు ఆపరేషన్ నిమిత్తమై వారికి కావలసిన బి పాజిటివ్ రక్తం దొరకకపోవడంతో ఐవిఎఫ్ యువజన విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్ గుప్తా,భాను తేజ ల సహకారంతో కెబిఎస్ రక్తనిధి కేంద్రంలో మోక్ష వైద్యశాలకు చెందిన నందు ఎనిమిదో సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ముందుకు ముందుకు వచ్చిన రక్తదాత నందు మరియు ఐవిఎఫ్ యువజన విభాగం నాయకులు ఎర్రం ఈశ్వర్ గుప్తా,భాను తేజ,రక్తదాత నందు లకు అభినందనలు తెలియజేశారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం 2007లో కామారెడ్డి రక్తదాతల సమూహం ఏర్పాటు చేయడం జరిగిందని నాటినుండి నేటి వరకు 25 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి భారతదేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా రికార్డుల్లోకి ఎక్కడం జరిగిందన్నారు.తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రానున్న రోజుల్లో మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించి చిన్నారుల ప్రాణాలను కాపాడుతామన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలి

– తహశీల్దార్ రామకృష్ణారెడ్డి.

నడిగూడెం జనవరి 30 (తెలంగాణ పత్రిక)



బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలని మండల తహశీల్దార్ రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నడిగూడ మండల కేంద్రంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహల నిర్మూలలకై గ్రామంలో ప్రధాన రహదారిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం బస్టాండ్ వద్ద జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఎంపీడీవో మల్సూర్ నాయక్ మాట్లాడుతూ చదువుకునే వయసులో పెళ్లిళ్లు చేయరాదని తల్లిదండ్రులకు సూచించారు. ఎస్సై జి అజయ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించే వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్యాధికారి హరినాథ్ మాట్లాడుతూ చిన్నతనంలో పెళ్లిళ్లు చేస్తే అనారోగ్యానికి గురయ్య ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్,ఎంపీఓ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,బాణాల సతీష్ కుమార్, కాసాని మాదవి గోపినాథ్, నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,చిల్లంచర్ల సత్యనారాయణ,గడ్డం మల్లేష్ యాదవ్,బెల్లంకొండ సత్యనారాయణ,గుండు విజయరామారావు, దాసరి శ్రీనివాస్,పల్లపు నాగేశ్వరరావు,కాసాని శివకృష్ణ,కొండా వెంకన్న,షేక్ జలీల్,కత్తి విజయ్,మౌలాన,శ్రీరాముల శ్రీను,యలక సంజీవరెడ్డి,షేక్ జలాలుద్దీన్, కన్నీ బోయిన కిషోర్, ఆర్ఐలు గోపాలరావు,మల్సూర్, జి పి ఓ కోటయ్య, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ నిర్వాహకురాలు నోసిన లావణ్య, మండల జి పి ఓ లు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది,గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## షోరూంలోనే వాహన రిజిస్ట్రేషన్ జిల్లాలో అమల్లోకి నూతన విధానం





– కొనుగోలు చేస్తే సాయంత్రానికి పూర్తి

– జిల్లా రవాణాశాఖాధికారి వెంకటస్వామి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 జనవరి

నాన్‌ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు కొనుగోలు చేసేవారు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి రావాల్సిన అవసరం ఉండదు. కార్లు, ద్విచక్రవా హనాలు కొనుగోలు చేసిన వారు ఇకపై షోరూంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకోవచ్చు. రవాణా శాఖ కొత్తగా ప్రవేశపెట్టిన ఈ విధానం ఈ నెల 24 నుంచి జిల్లా వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిందని జిల్లా రవాణా శాఖాధికారి వెంకటస్వామి తెలిపారు. గురువారం జిల్లాలో కేంద్రంలోని న్యూ వాసు హీరో మోటార్స్ షోరూంలో వాహనదారులకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టీఆర్) పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 23 వరకు కొనుగోలు చేసిన వాహనాలకు మాత్రం రవాణా శాఖ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ జరుగుతు ందని డీటీఓ తెలిపారు. అలాగే, వాణిజ్య వాహనాల కు సంబంధించి రవాణా శాఖ కార్యాలయానికే రావాలని పేర్కొన్నారు. మిగతా వాహనాల(కార్లు, ద్విచక్రవాహనాలు)కు షోరూం డీలర్లే శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేస్తారని తెలిపారు. వాహనదారుడు షోరూమ్ లో ఉదయం వాహనాన్ని కొనుగోలు చేస్తే సాయంత్రానికి శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని తెలిపారు. ఒకవేళ సాయంత్రం కొనుగోలు చేస్తే మరుసటి రోజు ప్రక్రియ చేస్తారని పేర్కొన్నారు. ఇందుకోసం అవసర మైన పత్రాల(ఇన్వాయిస్ ఫారం- 21,22,, ఇన్సూ రెన్స్, చిరునామా ధ్రువీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్, పాన్ కార్డు వాహనాల ఫొటో)లను డీలర్లే ఆన్లైన్లో అప్లోడ్ చేయనుండగా.. రవాణా శాఖ కార్యాలయంలో పరిశీలించి రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు. ఆపై గతంలో మాదిరిగానే స్పీడ్ పోస్ట్ ద్వారా వాహన యజమానికి కార్డు చేరుతుందని చెప్పారు. ఈ ప్రక్రియలో వాహన దారులకు సమస్యలు ఎదురైతే ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయం ద్వారా ఉద్యోగులు ఎన్ఫోర్స్మెంట్తోపాటు ఇతర సేవల పై పూర్తిగా దృష్టి సాధించే అవకాశముం టుంటుందని డీటీఓ వెల్లడించారు. ఈ కొత్త విధానంతో వాహన దారులకు రాకపోకలు. రవాణా ఖర్చు.. సమయం వృథా కాకుండా ఉంటుందన్నారు. నిత్యం రవాణా శాఖ కార్యాలయంలో సుమారు 50 రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 షోరూమ్ ల్లో జరగనున్నాయి. ఇప్పటికే షోరూం డీలర్లకు ఈ ప్రక్రియ పై అవగాహన కల్పించామ న్నారు. ఈ కార్యక్రమంలో హీరో మోటార్స్ ప్రొప్రైటర్ బండ నరేందర్, బద్రినాథ్, వాహనదారులు, రవాణా శాఖ సిబ్బంది సందీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఇలా త్రిపాఠి

**కామారెడ్డి ,జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి పరిశీలించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో గత బుధవారం నుంచి మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ జరుగుతున్నదని తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్క్రూటీని తేదీ 31వ తేదీ కాగా, తదుపరి ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు అందిన నామినేషన్ల సంఖ్య, నియమించిన ఆపరేటర్ల వివరాలు, అభ్యర్థుల సంఖ్య, బృందాల ఏర్పాటు, శిక్షణ తరగతుల నిర్వహణ, వెబ్‌కాస్టింగ్ సదుపాయం, ప్రింటింగ్ ప్రెస్ వివరాలు, బ్యాలెట్ బాక్సుల సరఫరా తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధు మోహన్, ఆర్డీవో వీణ,మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసీల్దార్ జనార్ధన్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కాదు ఫేక్ పాలిటిక్స్

- ఉద్యమ నాయకుడిపై కుట్రలు
- ప్రజల తిరుగుబాటు ఖాయం!
- తెలంగాణ ఆత్మగౌరవం కేసీఆర్!
- నోటీసులు కాదుడ న్యాయం కావాలి!

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 30, (తెలంగాణ పత్రిక)**

కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ పాలనకు నిరసనగా శేరిలింగంపల్లి బిఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి! తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నాయకుడు కేసీఆర్‌పై రాజకీయ కక్షతో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఆల్విన్ చౌరస్తా జంక్షన్ వద్ద బిఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ తమ ఆగ్రహాన్ని ఉగ్రరూపంలో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు వాలా హరీష్ రావు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, శ్రీనివాస్ గౌడ్, దారుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్, పార్నాంది శ్రీకాంత్, అలాఉద్దీన్ పటేల్, బాబు మోహన్ మల్లేష్, రామకృష్ణ గౌడ్, గోపరాజు శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో





పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలా హరీష్ రావు తీవ్ర స్వరంతో మాట్లాడుతూ, తెలంగాణ కోసం ప్రాణాలను లెక్కచేయని ఉద్యమ నాయకుడు కేసీఆర్‌ను అణిచివేయాలన్న కాంగ్రెస్ కుట్రలకు ఇది నిదర్శనం. ఫోన్ ట్యాపింగ్ కేసుతో కేసీఆర్‌కు ఏమాత్రం సంబంధం లేకపోయినా కావాలనే సిట్ నోటీసులు పంపించి రాజకీయ ప్రతీకారం తీర్చుకుంటున్నారు అని మండిపడ్డారు. తెలంగాణను ఇచ్చిన నాయకుడి పై అక్రమ కేసులు పెట్టే ధైర్యం కాంగ్రెస్‌కు ఎక్కడి నుంచి వచ్చింది? ప్రజల సమస్యలను పక్కనపెట్టి, ఉద్యమ నాయకులపై కక్షసాధింపు రాజకీయాలు చేయడం రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు అద్దం పడుతోందని బిఆర్ఎస్ నాయకులు ధ్వజమెత్తారు. నిరసనకారులు వద్దురా నాయన కాంగ్రెస్ పాలన, కేసీఆర్‌ను టచ్ చేస్తే తెలంగాణ ఊరుకోదు రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, సిట్ కాదు ఇది రాజకీయ కక్ష సాధింపు, అంటూ నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ ప్రతీకార ధోరణి మానుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు..

# అగ్రంపాడు జాతరలో సంప్రదాయ పూజలు నిర్వహించిన సమ్మక్క పూజారులు





**ఆత్మకూర్: జనవరి 30 (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండలం అగ్రంపాడు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో సమ్మక్క తల్లికి సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించిన పూజారులు భక్తుల ఆకర్షణగా నిలిచారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, ఆదివాసీ సంప్రదాయాలను కాపాడుతూ పూజారులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. సమ్మక్క తల్లి వన ప్రవేశం, గద్దెలపై కొలువు తీరు కార్యక్రమాలను పూజారులు శాస్త్రోక్తంగా నిర్వహించడంతో జాతరలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పూజల సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకొని, అమ్మవారి దీవెనలు పొందారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో గ్రామం, మండలం, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జాతరకు వచ్చే ప్రతి భక్తుడికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని తెలిపారు.అగ్రంపాడు జాతరలో పూజారుల సేవలు భక్తిశ్రద్ధలతో సాగుతుండటంతో పాటు, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయని భక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సిఐ సంతోష్, జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో కూడిన సేవలకు గుర్తింపు





- ఆదర్శ ఉపాధ్యాయుడు లక్ష్మీనర్సుకు కలెక్టర్ చేత ప్రశంసా పత్రం అందజేత

**అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 30, తెలంగాణ పత్రిక.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం విద్యాశాఖలో సుదీర్ఘకాలం పాటు నిరుపమాన సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న ఆదర్శ ఉపాధ్యాయుడు జి. లక్ష్మీనర్సును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ( డి ఈ ఓ) బి. నాగలక్ష్మి ఘనంగా అభినందించారు. అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం ఎం.పి.యు.పి.ఎస్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ( సోషల్ స్టడీస్) స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసిన లక్ష్మీనర్సు, తన వృత్తి పట్ల చూపిన అంకితభావానికి గుర్తింపుగా విద్యాశాఖ జారీ చేసిన ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ మాట్లాడుతూ: "లక్ష్మీనర్సు కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అసాధారణ కృషి చేశారు. జిల్లా విద్యా రంగ అభివృద్ధిలో ఆయన అందించిన సేవలు ఎంతో ఆదర్శనీయమైనవి."పదవీ విరమణ పొందుతున్న లక్ష్మీనర్సు గారు తన శేష జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో, సుఖసంతోషాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించారు.

## బి ఆర్ ఎస్ అభ్యర్థుల నామినేషన్ లు

- 15వ వార్డ్ అభ్యర్థి గా చకిలేల.అలివేణి నాగరాజు
- 14వ వార్డ్ అభ్యర్థి గా మడిపెద్ది.స్రవంతి మల్లేష్
- 9వ వార్డ్ అభ్యర్థి గా కిన్నెర కవిత సతీష్

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :**



తొర్రూర్ మున్సిపల్ ఎన్నికలలో బి ఆర్.ఎస్.అభ్యర్థులుగా,మూడవరోజు 15 వ వార్డు నుండి చకిలేల.అలివేణి నాగ రాజు, 14వ వార్డు అభ్యర్థిగా మడిపెద్ది స్రవంతి మల్లేష్, 9వ వార్డ్ అభ్యర్థిగా కిన్నెర కవిత సతీష్ లు తమ వార్డుల కార్యకర్త లు నాయకు ల తో నామినేషన్ వేయడం జరిగినది. నామినేషన్ వేసిన అభ్యర్థులు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో తమ వార్డు ల లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ వార్డు అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. గతంలో తొమ్మిదో వార్డ్ అభ్యర్థిగా చకిలేల. అలివేణి నాగరాజు పోటీ చేసి అఖండ మెజార్టీతో గెలిచి వార్డు సభ్యులకు అందుబాటులో ఉండి వార్డును ఎంతగానో అభివృద్ధి చేసినామణి ఈ సారి 15 వ వార్డ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్నా నాని వార్డు అభివృద్ధికి నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సహకరిస్తామని తెలిపారు ఈ సారి తొమ్మిదో వార్డ్ ఎస్సీ జనరల్ కావడంతో కిన్నర .కవిత సతీష్ ల కు అవకాశం లభించినది. 9వ వార్డులో చఖిలేల మణిరాజ్ సహకారంతో వార్డ్ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. 14వ వార్డు నుండి గతంలో ఎన్నమనేని శ్రీనివాసరావు బిఆర్ఎఫ్ అభ్యర్థిగా గెలుపొందినారు శ్రీనివాస్ రావు సహకారం తో ఈసారి స్థానం బీసీ మహిళ కావడంతో 14 వ వార్డ్ లో మడిపెద్ది స్రవంతి మల్లేశము కు భారత రాష్ట్ర సమితి అవకాశం ఇచ్చినది. వారు మాట్లాడు తూ సభ్యులకు అందుబాటులో ఉంటూ వార్డు,అభివృద్ధికి,తోడ్పడుతానని ,మాట్లాడుతూ తెలిపినారు.

## అంగన్వాడి కేంద్రంలో యూనిఫాం దుస్తులు పంపిణీ



**పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 30.**

పోతంగల్ మండలంలోని చేత నగర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో చిన్నారుల పుట్టిన వేడుకలను పురస్కరించుకొని సెంటర్ నందు సర్పంచ్ అంగన్వాడి సెంటర్ చిన్నారుల తల్లులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామ సర్పంచ్ కాంతాబాయి సునీల్ చేతుల మీదుగా చిన్నారులకు యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతిరోజు చిన్నారులకు అంగన్వాడి సెంటర్ ను పంపించాలన్నారు సెంటర్ నందు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు అంగన్వాడి సెంటర్ నందు పౌష్టికాహారం బాలామృతం కోడిగుడ్లను అందజేస్తున్నారని తెలిపారు అంగన్వాడి సెంటర్ నందు చిన్నారులు ప్రతిరోజు రావడంతో ప్రైమరీ స్కూల్ కు వెళ్లే సమయంలో వారిలో ఉన్న భయాన్ని పోవడం జరుగుతుందన్నారు అంగన్వాడి సెంటర్ నందు చిన్నారులకు ఆటపాటలు డాన్సను నేర్పుతూ చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు చూసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాంతబాయి సునీల్ ఉప సర్పంచ్ యాదవరావు గ్రామ కార్యదర్శి కేకప్ప వార్డు మెంబర్లు లక్ష్మణ్ మారుతీ సావిత్రి రాజా భాయి రాజేందర్ రంజనా జ్యోతి అంగన్వాడి చిన్నారులు తల్లులు కవితా జయ అర్చన శ్రీలత సునీత నవీన గంగాసాగర్ రజిత అంకిత మౌనిక అంగనవాడి టీచర్ ద్రౌపతి ఆయమ్మ నవీన గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం నిర్వహించిన లెప్రసీ అధికారి శంకర్ రాథోడ్

**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి 30 (తెలంగాణ పత్రిక)**




మెదక్ జిల్లా లెప్రసీ అధికారి శంకర్ రాథోడ్, జూనియర్ కాలేజీ విద్యార్థులకు లెప్రసీ వ్యాధి పై అవగాహనా కల్పించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తు మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సమాజంలో కుష్టు వ్యాధి వ్యతిరేక దినంగా జరుపుకుంటున్నాం ఈ వ్యాధిగ్రస్తుల పట్ల ఏ విధమైన బేధాభిప్రాయాలు చూపమని కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి సాయశక్తుల కృషి చేస్తామని .జిల్లా అధికారి.రాథోడు వైద్య సిబ్బంది. లెక్చరర్లు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.స్పర్శ లేని మచ్చలు ఉన్న వారు ఎవరైనా మీకు కనిపి స్తే మీ PHCలోని వైద్యాధికారి కి చూపించుకోవాలని సూచిం చారు. 5మచ్చల లోపు ఉన్నట్లయితే PB చికిత్స అందిస్తామని, 5కన్నా ఎక్కువ స్పర్శ లేని మచ్చలు ఉన్న వారికి MB చికిత్స అందిస్తామని తెలిపారు. కుష్టు (లెప్రసీ )వ్యాధి ఉన్న వారు భయపడ వలసిన అవసరం లేదని చికిత్స ద్వారా కోలుకుంటారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాలేజీ లెక్చరర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 16వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ దాఖలు చేసిన మీర్జాపురం హరిశంకర్



తెలంగాణ దినపత్రిక జనవరి 30: బోధన్ మండలం:

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 16 వార్డ్ హరిజనవాడ కౌన్సిలర్‌గా మిర్జాపురం హరిశంకర్ వార్డు ప్రజలుతో కలిసి స్థానిక జూనియర్ కళాశాల కేంద్రంలోని ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి . వార్డు ప్రజల మౌలిక సదుపాయాల కల్పన, సమస్యల పరిష్కారమే నా లక్ష్యం అని అన్నారు. వార్డు అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పేర్కొంటూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని వార్డు ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గేలిపించాలని కోరారు. వార్డు ప్రజల్లో ఒకరిగా, మీ బిడ్డగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు, ప్రోత్సాహం తనలో మరింత ఉత్సాహాన్ని వార్డు కౌన్సిలర్ గా విజయ మార్గ స్ఫూర్తికి దడుగులో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచారాలు పేరుతో అంధకారం లోకి నెట్టొద్దు

– యం పి డి ఓ ఆంజనేయులు



మోతె , జనవరి 30 తెలంగాణ పత్రిక

ఆచారాల పేరుతో ఎవరిని అంద కారం లోకీ నెట్టొద్దని ప్రజలు ఎవరు అలా జీవించ వద్దని యం పి డి ఓ ఆంజనేయులు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని హుస్సేనాబాద్ , కొత్త గూడెం , సిరికొండ , కస్తూరి భా గాంధీ పాఠశాలలో జిల్లా లీగల్ సర్వీస్ ఆధారిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అయన మాట్లాడుతూ రోజు రోజు కు సంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న చంద్ర గ్రహణంపైకి రాకేట్ల తో ప్రయనిస్తున్న తరుణంలో ఊరు చివర లో పసుపు కుముకుమ నిమ్మకాయలను చూచి భయ బ్రాంతులకు గురైతున్న మని చెప్పారు ఆస్థి కోసమో బంధుత్వం కోసం పిల్లల జీవితాలను బలిచేయవద్దని పిల్లల చదువు కోసం ప్రభత్వం లక్షల కోట్లు ఖర్చు చేసి విద్యా బోధన చేస్తున్నారని పిల్లలకు కావాల్సిన ప్రతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని అర్ధంతరంగా పెళ్లిళ్ల పేరుతో బాలల భవిష్యత్ ను పాడు చేయవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ ఆధారిటి వాలెంటరీలు గుద్దేటి వెంకన్న, పల్లెల లక్ష్మణ్ , యస్ కృష్ణవేణి , ఏ పి ఓ నాగేష్ , ఈ సి శ్రీహరి, ఐ సి డి యస్ మోతె సెక్టర్ విస్తరణ అధికారి బి లక్ష్మి , హుస్సేనా బాద్ సర్పంచ్ అక్కిన పల్లి శ్రీరాములు కార్యదర్శి సౌమ్య , కొత్త గూడెం కార్యదర్శి కవిత , కస్తూరి భా గాంధీ పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ రజిని , ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామ్, అంగన్వాడీ టీచర్ శ్రీలత విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో విద్యార్థులు తమ ప్రతిభను కనపర్చి గుర్తింపు తేవాలి

– జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి



కామారెడ్డి ,జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విద్యార్థులుక్రీడలలో రాష్ట్ర జాతీయ స్థాయిలో గెలుపొంది గ్రామానికి జిల్లాకు గుర్తింపు తేవాలి అని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ అన్నారు. శుక్రవారం సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాల ముగింపు, బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా గారు షబ్బీర్ అలీ గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దమండల స్థాయిలో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతులను ట్రోపీలను అందజేశారు. మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్ బాలికల విభాగం క్రీడాకారులకు తన విరాళంతో ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పాత రాజు, సర్పంచ్ ఆశ బోయిన అక్షర శ్రీనివాస్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ విజయ్ కుమార్, ఎంపీఓ రవికుమార్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి, స్వామి, వివిధ పాఠశాలల పీడీలు అనిల్ కుమార్, సాయి మౌర్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామారెడ్డిలో మహిళలు పిల్లల రక్షణ బాధ్యత అంశం పై అవగాహన సదస్సు

కామారెడ్డి ,జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కామారెడ్డి వారు శని వారం ఉదయం కామారెడ్డి లోని కళాభారతి హాల్ నందు "మహిళలు ,పిల్లల రక్షణ సామాజిక బాధ్యత" అనే అంశం పై ఒకరోజు సెన్సిటైజేషన్ (అవగాహన) కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్, హైదరాబాద్ న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కామారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళలు పిల్లల హక్కులు, గౌరవ పరిరక్షణ, చట్టపరమైన రక్షణలు, దుర్వినియోగ నివారణ, బాధితులు వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరం, అలాగే సమాజ భాగస్వామ్యంతో న్యాయం మరియు భద్రత సాధించే విధానాలపై విస్తృత అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, కమ్యూనిటీ పెద్దలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కళాశాల విద్యార్థులు, పారా లీగల్ వాలంటీర్లు , కమ్యూనిటీ మెడియేషన్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.అనంతరం గౌరవనీయ న్యాయమూర్తులు కామారెడ్డి ఆర్‌డిఓ కార్యాలయంలో న్యాయ సహాయ కేంద్రం (లీగల్ ఎయిడ్ క్లినిక్) ను ప్రారంభించనున్నారు. దీని ద్వారా ముఖ్యంగా వృద్ధులకు ఉచిత న్యాయసేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. అలాగే



కామారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో తల్లి పాలిచ్చే గది ను కూడా ప్రారంభించి, ప్రజలకు అనుకూలమైన న్యాయ మౌలిక సదుపాయాల కల్పనకు న్యాయవ్యవస్థ కట్టుబాటును చాటనున్నారు. అనంతరం కామారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులతో పరస్పర సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డా. సిహెచ్.వి.ఆర్.ఆర్. వరప్రసాద్, గౌరవ ప్రధాన జిల్లా న్యాయమూర్తి & చైర్మన్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కామారెడ్డి, టి. నాగరాణి, కార్యదర్శి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కామారెడ్డి, జిల్లాలోని సంబంధిత అన్ని వాటాదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## తప్పులు లేకుండా నామినేషన్ ప్రక్రియ





– నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 జనవరి

నామినేషన్ దరఖాస్తుల్లో తప్పులు లేకుండా నింపాలని, నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. రామాయంపేట మున్సిపాలిటీ కి ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సాధారణ పరిశీలకులు రవి కిరణ్ గారితో కలిసి పరిశీలించారు. నామినేషన్ పత్రాలను, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పలు సలహాలు సూచనలు అందించారు. ఎన్ని వార్డు ఉన్నాయి? ఎన్ని నామినేషన్ వచ్చాయని ? సాధారణ పరిశీలకులు ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. తప్పులు లేకుండా నామినేషన్ ప్రక్రియ జరగాలని,నామినేషన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమానిబంధనను తూచా తప్పకుండా అనుసరించి నామినేషన్ ప్రక్రియ కొనసాగాలన్నారు. నామినేషన్ పత్రాలతో పాటు జతచేసే జిరాక్సను సరిచూసి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తదితరులు ఉన్నారు.

## వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలి

– మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 జనవరి

వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు. నిజాంపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి ప్రత్యేక తరగతులను కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి అదనపు తరగతులు నిర్వహించలని తెలిపారు.ప్రత్యేక తరగతుల నిర్వహణ వల్ల నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల బోధన శైలిని పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు.ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని



సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలి





– రోడ్డు ప్రమాదాలను నివారించాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 జనవరి

రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేసి, రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రహదారుల అధికారులు,పోలీస్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ,గుంతలు పూర్చాలని, రోడ్లపై సి సి కెమెరాలు, సిగ్నల్స్, సైన్ బోర్డు లు, యు టర్నింగ్ పాయింట్స్ లు, సోలార్ బల్బులు, లాంటి మొదలగు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.

**మత్తు పదార్థాలను నిరోధించాలి**

మత్తు పదార్థాలను నిరోధించాలని, మత్తు పదార్థాలపై నిఘా పెంచాలని, పాఠశాల ,కళాశాల స్థాయిలో విద్యార్థులకు మత్తు పదార్థాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం ఫోక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, ముఖ్యమైన సహాయ హెల్ప్ లైన్ నంబర్ల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్,ఈ ఈ వేణు, డిడబ్ల్యువో హిమా భార్గవి, డి ఎస్ పి లు, రోడ్డు రవాణా అధికారులు, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం





- 74వ ఆవిర్భావ దినోత్సవం వేడుక
- ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు
- మోహన్ సింగ్ రాథోడ్

తెలంగాణ పత్రిక జనవరి 30 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం నగరం: తెలంగాణ రాష్ట్రం: 74వ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ 30 జనవరి 2026 న గిరిజన విద్యుత్ భవన్ విద్యుత్ సౌదా మిట్ కాంపౌండ్ లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం 74వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ రాథోడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈసమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆవిర్భావం 1953 నుంచి ఇప్పటి వరకు బంజారా సమాజ అభ్యు న్నతికి చేసిన పోరాటాలు సేవలను ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రముఖ నాయకులు అమర్ సింగ్ తిలావత్, మాజీ మంత్రి కే.జగన్నాధరావు ఐపీఎస్ (రిటైర్డ్) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రవీంద్ర నాయక్ ఐపీఎస్ (రిటైర్డ్) సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ధనుంజయ నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ సుమన్ రాథోడ్, లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ & మాజీ జడ్పిటిసి, కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు శివాజీ నాయక్,ఉపాధ్యక్షులు నారాయణ నాయక్, ప్రధాన కార్యదర్శి బస్కి నాయక్ భానోత్, ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్, కోశాధికారి విష్ణునాయక్, కార్యదర్శి రవీంద్ర నాయక్, ఉస్మానియా యూనివర్సిటీ అశోక్ రాథోడ్, కునాల్ రాథోడ్, హరి సింగ్ యాదవ్, అధ్యక్షులు బాపునగర్, భీముడు నాయక్ తేజావత్ ప్రధాన కార్యదర్శి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, మాలు నాయక్, లక్పతి, అజయ్ చౌహాన్ బాపునగర్, రాష్ట్ర నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కుమారి సావిత్రి రాథోడ్ పాటలతో ఆలపించారు ఈసందర్భంగా జెండా ఆవిష్కరణ సంఘ సేవలపై సందేశం ఇచ్చారు. బంజారా సమాజ హక్కులు విద్య ఉద్యోగాలు రాజకీయ ప్రాతినిధ్యం ముఖ్యమని మోహన్ సింగ్ రాథోడ్ అన్నారు.

# బోధన్ మున్సిపల్ ఎన్నికల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఈల త్రిపాఠి





తెలంగాణ పత్రిక బోధన్. మండలం. జనవరి. 30.

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని. ఎన్నికల కేంద్రాన్ని సందర్శించిన నిజాంబాద్ జిల్లా కలెక్టర్ ఈల త్రిపాటి బోధన్ లొ ఎన్నికల సమయం ముగిసిన అనంతరం కేంద్రనీ పరిశీలించి ఆమె తిరిగి వెళ్లే ముందు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లా కలెక్టర్ ను కలిసి ఆమెతోపాటు వాళ్లు సెల్ఫీ తీసుకోవడం జరిగింది. అనంతరం విద్యార్థులు మేడం మీ యొక్క ఇష్టమైన సబ్జెక్ట్ ఏది అని విద్యార్థులు అడిగిన ప్రశ్నకు. అన్ని సబ్జెక్టులు ఇష్టమని మరియు విద్యార్థులందరూ బాగా చదవాలని నాలాగా మీరు కూడా కలెక్టర్ లేదా ఐపీఎస్ ఆఫీసర్లు కావాలని మంచి ఉద్యోగంలో స్థిరపడాలని పదోతరగతి విద్యార్థులను మాట్లాడించడం జరిగింది. మేడం మా బోధన్ పాఠశాలను సందర్శించండి ఒకసారి అని పిల్లలు కలెక్టర్ ను అడిగారు అలాగే ఎలక్షన్స్ అయిన తర్వాత మీయొక్క పాఠశాలను సందర్శించడానికి వస్తానని ఆమె చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేయడం అనంతరం ఆమె ఎలక్షన్ డ్యూటీ పైన వచ్చానని ఇక ఎప్పుడైనా వీలుంటే మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళటం వెళ్లేటప్పుడు విద్యార్థులు భాయ్ మేడం అని చెప్పడంతో అక్కడ మేడం సంతోషంగా భాయ్ అని చెప్పడం జరిగింది ఆమె వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా బోధన్ ఎమ్మార్వో విట్టల్ పోదాం మునిసిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ ఎన్నికల అధికారి. బోధన్ ఎసిపి శ్రీనివాస్ బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణ మరియు వారి సిబ్బంది వారి వెంట ఉన్నారు.

# ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో నామినేషన్ల హోరు





- ర్యాలీలతో బలప్రదర్శన.. యువత పోటాపోటీ

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 30 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మరియు ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉత్సాహంగా కొనసాగుతోంది. కొత్తగా ఏర్పాటు అయిన ఈ రెండు మున్సిపాలిటీల్లో తొలిసారి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు తమ తమ బలాన్ని చాటుకునేందుకు భారీ ర్యాలీలతో నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల రోజుల్లో ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీ కార్యాలయాల వద్ద సందడి నెలకొంది. పార్టీ జెండాలు, నినాదాలతో అభ్యర్థుల అనుచరులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఎన్నికల హడావుడి స్పష్టంగా కనిపించింది. అభ్యర్థులు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీలుగా వెళ్లి నామినేషన్లను సమర్పించారు.కొత్త మున్సిపాలిటీలుగా అవతరించడంతో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై హామీలతో అభ్యర్థులు ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి పెద్ద సంఖ్యలో అడుగుపెట్టడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా మారింది. పలువురు యువ అభ్యర్థులు వార్డు స్థాయిలో నామినేషన్లు దాఖలు చేయడంతో పోటీ ఆసక్తికరంగా మారింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జనసేన పార్టీ తరఫున కూడా పలువురు అభ్యర్థులు వివిధ వార్డుల్లో నామినేషన్లు దాఖలు చేశారు. మరోవైపు ప్రధాన పార్టీల్లో కొన్ని వార్డుల పరిధిలో ఇద్దరిద్దరు అభ్యర్థులు నామినేషన్లు వేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.ఈ నేపథ్యంలో ఆయా పార్టీల్లో బీఫారం ఎవరికీ దక్కుతుందన్న దానిపై అభ్యర్థులు, కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. మొత్తంగా ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రక్రియ వేగంగా సాగుతోంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం వరకు వేచి చూస్తే తుది బరిలో నిలిచే అభ్యర్థులు ఎవరన్నది స్పష్టతకు రానుంది. అప్పటి వరకు రాజకీయ వర్గాల్లో ఆసక్తి, ఉత్కంఠ కొనసాగనుంది.

## సీఎం కప్ పోటీల్లో శిశు మందిర్ విద్యార్థుల ప్రతిభ



ముధోల్:30జనవరి (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో శిశు మందిర్ విద్యార్థు లు మెరుగైన ప్రతిభను కనబరిచి నట్లు పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో విద్యార్థులు ఆర్.సాత్విక్ - జావెలిన్ త్రో,ఎస్.సారిక - డిస్క్ త్రో ఆర్.యోగి త - త్రి యథ్లాన్,బి.సాత్విక - 3వేల మీ.ప.పందెం,యం.నీరజ్ - త్రి యథ్లాన్,ఎస్.గంగాప్రసాద్ - 3వేల మీ.ప.పందెం, కె.సాత్విక - త్రి యథ్లాన్ లో గెలుపొందరన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థు లను ప్రబంధకారిణి సభ్యులు, ఆచా ర్యులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకట్ రెడ్డి నగర్ లో ఫ్రీ హెల్త్ క్యాంప్

- బిజెపి నాయకులు గడ్డం వెంకట్ సాయి ఆధ్వర్యంలో



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 30 తెలంగాణ పత్రిక

వెంకట్ రెడ్డి నగర్ శ్రీ త్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో మెడికూర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఐ చెకప్, బీపీ షుగర్ ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని యువ నేత గడ్డం సాయికిరణ్ ప్రారంభించారు. ప్రజల ఆరోగ్యమే మా ప్రథమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సహకరించిన మెడికూర్ టీమ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు.

# వాసవి క్లబ్ బిబిపేట ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు



కామారెడ్డి ,జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గాంధీ వర్ధంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా బిబిపేటవాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారంబస్టాండు వద్దగల మన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది, తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్, కార్యదర్శి రెడ్డి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి జుర్రీగల శ్రీనివాస్, వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, జోన్ చైర్మన్ తుడుపునూరి నాగభూషణం మరియు గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయినాథ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ యాదగిరి, కార్యదర్శి శ్రీనివాస్ ,చంద్రశేఖర్, వెంకటేశం, బైరయ్య, రాజశేఖర్, రాజేందర్, బాల చంద్రం, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసిన మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు.

- మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతిల ఆశీస్సులతో విజయం సాధిస్తా. కుసుమ బాబు



కోదాడ ; జనవరి 30 (తెలంగాణ పత్రిక)

కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మునిసిపల్ ఎన్నికల్లో 31వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలోకి దిగారు. గ్రామ పాలనలో తనకున్న అనుభవం, ప్రజాసేవ నేపథ్యం ఆధారంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల ఆశీస్సులు, మద్దతుతోనే తాను ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు తెలిపారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలే తనకు ప్రధాన బలమని ఆమె అన్నారు.31వ వార్డులో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, మద్దతుతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానన్న ధీమాను ఆమె వ్యక్తం చేశారు. కాగా నామినేషన్ కు ముందు ఆమె దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు మహిళలు తత్తులు పాల్గొన్నారు.

## 15 34 10 23 16 వార్డులలో బిజెపి అభ్యర్థుల కౌన్సిలర్లు నామినేషన్ దాఖలు.



కోదాడ :జనవరి 30 (తెలంగాణ పత్రిక)

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో 15, 34, 10 23 16 వార్డులలో బిజెపి అభ్యర్థులు కౌన్సిలర్లుగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్లు అభ్యర్థులు మాట్లాడుతూ వార్డు లలో అన్ని విధాలుగా అభివృద్ధి, చేసేందుకు ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓట్లు 15వ వార్డు నూనె సులోచన, 34 వార్డు వేపూరి వెంకటరమణ, పదో వార్డు కనుమరులపూడి శ్రీహరి, 23వ వార్డు బ్రాహ్మణపల్లి భార్గవి, 16వ వార్డు రామిశెట్టి కృష్ణవేణి లకు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని వార్డుల ప్రజల్ని కోరారు వార్డులలో అనేక మౌలిక సదుపాయాల రూపకల్పనకు విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ , సీసీరోడ్లు, వార్డు పరిశుభ్రత పరిష్కారానికి అధికారుల సహాయ సహకారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని గతంలో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి దండ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంగవీటి రామారావు మున్సిపల్ ఇంచార్జి కన్వీనర్లు బొలిశెట్టి కృష్ణయ్య, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, పురుషోత్తం, జిల్లా ఇన్చార్జి జనార్ధన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్వాల గడ్డ పై గులాబీ జెండాను ఎగరవేదం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30/01/26

పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా. ఆంజనేయ గౌడ్ గారు. నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్.కేశవ్ ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గద్వాల మున్సిపాలిటీ పరిధిలో 1,19 వ వార్డు లకు చెందిన కాంగ్రెస్,బిజెపి పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారికి డా.అంజనేయ గౌడ్, బాసు హనుమంతు నాయుడు, బిఎస్ కేశవ్ గార్ల పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. రవి,వెంకటస్వామి,చిన్న రాముడు (దుబన్న),కె.శివ రాముడు, బి.రాముడు, కె.కె.,శేషు, రంగన్న, భాస్కర్, ఎం.శివన్న, కె.పరశురాముడు, టీ.గోపాల్, నరేందర్, మహేష్, మరియు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున చేరారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, పటేల్ జనార్దన్ రెడ్డి,శ్రీరాములు, శ్రీనివాస్,గోవిందు, రాము,నాగరాజు, రవి,ప్రహ్లాద్,రఘు, వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

## బాలేష్ ను హత్య చేసిన నిందితుని అరెస్ట్

– తూప్రాన్ సి ఐ రామకృష్ణ



మెదక్ జిల్లా ప్రతినిధి,జనవరి 30 (తెలంగాణ పత్రిక)

వివాహేతర సంబంధంతోనే వెల్దుర్తి మండలం బండమీదిపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ గంపల బాలేష్ ను అదే గ్రామానికి చెందిన అప్పల సాయిలు హత్య చేసినట్లు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు. శుక్రవారంనిందితుడు తానే హత్య చేసినట్లు ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.గత కొద్ది రోజులుగా మృతుడు బాలేష్ కు సాయిలు భార్య వినోదకు అక్రమ సంబంధం ఉందని అనుమానంతో సాయిలు బుధవారం రాత్రి గ్రామ సమీపంలో ఇద్దరు ఒకే చోట ఉండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకొని బాలేష్ ను గొడ్డలితో నరికి చంపినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు సీఐ వెంట వెల్దుర్తి ఎస్ఐ రాజు ఉన్నారు.

# దోమకొండలో బొడ్రాయిని ప్రతిష్టించి ఊర పండగ ప్రారంభం

కామారెడ్డి ,జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలకేంద్రంలో శనివారం ఉదయం నుండి గ్రామమంతా ఏకమై అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో దోమకొండలో ఊర పండుగకు సర్వం సిద్ధం చేశారు. సుమారు 20 సంవత్సరాల క్రితం ఇక్కడ ఊర పండుగ నిర్వహించగా శనివారం నుండి ఐదు రోజులు పాటు ఘనంగా ఊర పండుగ ఉత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం బురుజు వద్ద ఊర పండగ బొడ్రాయిని ఉత్సవ కమిటీ ప్రతినిధి సర్పంచ్ ఐరన్ నరసయ్య ప్రతిష్టించారు డప్పు వైద్యాలు మేళ తాళాల మధ్య బొడ్రాయిని ప్రతిష్టించి గ్రామంలోని ప్రధాన వీధుల కింద బోనాలను ఊరేగించారు. సార్గమ్మ నిలయమైన బురుజు కోటకు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు. కట్ట మైసమ్మ,ఊరడమ్మ, ముత్యాలమ్మ ,నల్ల పోచమ్మ, ఆలయాల వద్ద సైతం అలంకరణ ఏర్పాట్లు పూర్తి చేశారు. అమ్మవార్ల విగ్రహాలు, పాదాలు, ఏనుగులు, రాట్నాలు, పలకలు ఆయుధాలను తయారు చేశారు.



సర్పంచ్ ఐరన్ నరసయ్య, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, పాలకవర్గపు సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు కలిసి ఊర పండగకు సంబంధించి నిర్వహణ కమిటీ వేసుకుని పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. బొడ్రాయి ప్రతిష్టించిన అనంతరం ముడుపు కట్టుట (గ్రామం దిగ్బంధం), చల్లని అంబలి



చేయడం, కొలువు వేయడం,సాయంత్రం గ్రామ దేవతలకు బోనాలు తీయడం చేస్తారు. గ్రామంలో కొలుపుల తల్లి గ్రామ పర్యటన ,ఆదివారం సార్గమ్మ వద్ద రంగం, గావు ,స్థానికులు గ్రామం వదిలి వంటలకు పోవడం, సోమవారం ఊడమ్మకు పూజలు, రంగం ,గావు, మంగళవారం కట్టమైసమ్మ కు పూజలు, రంగం, గావు, వంటలకు పోవడం కార్యక్రమాలు నిర్వహించినట్లు సర్పంచ్ నరసయ్య పేర్కొన్నారు. ఊర పండగను ఘనంగా విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలను కోరారు.

## గద్వాల కౌన్సిలర్స్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేసి సందర్భంలో భారీ ర్యాలీ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30/01/26

గద్వాల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాలు ఎగిరేద్దాం సీఎం గారికి కానుకగా ఇద్దాం. 37వార్డుల్లో కౌన్సిలర్స్ అభ్యర్థులను గెలిపించండి గద్వాల్ టౌన్ మరింత అభివృద్ధి చేసుకుందాం. ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల మున్సిపాలిటీ ఎన్నికల భాగంగా రాఘవేంద్ర కాలనీ నుండి పాత బస్టాండ్ వరకు భారీగా ర్యాలీ ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 37 వార్డు అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేసి సందర్భంలో భారీ ర్యాలీ ని నిర్వహించడం జరిగినది. ముందుగా రాఘవేంద్ర కాలనీ శ్రీ పాండురంగ దేవాలయంలో ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించి స్వామి వారి ఆశీస్సులను పొందడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయ పోలీస్ వివిధ రంగాల ప్రభుత్వ ఉద్యోగాలలో గద్వాల ప్రాంతానికి చెందిన యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం జరిగిందని తెలిపారు. గద్వాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియ కార్యక్రమాలు 37 వార్డుల నుండి అశేషమైన జనాలు రావడంతో గద్వాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అనేది. గద్వాల కోట పైన కాంగ్రెస్ జెండాను ఎగర వేసి సీఎం గారికి గద్వాల మున్సిపాలిటీకి కానుకగా ఇద్దాం. ఫిబ్రవరి 11వ తేదీ నాడు జరిగే మున్సిపాలిటీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 37 వార్డుల



అభ్యర్థులకు ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మున్సిపాలిటీ కౌన్సిలర్స్ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు, మహిళలు,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

## గాంధీ మార్గంలోనే కాంగ్రెస్ పోరాటం కట్ల చంద్రశేఖర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 30, (తెలంగాణ పత్రిక)

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం అందించిన గాంధీజీ సిద్ధాంతాలను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. అహింస, సత్యం, సామాజిక న్యాయం అనే విలువలపై కాంగ్రెస్ పార్టీ నిలబడి పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలకు విరుద్ధంగా దేశాన్ని విభజించే శక్తులకు కాంగ్రెస్ పార్టీ గట్టి ప్రత్యామ్నాయమని, ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ ముందుండి నడుస్తుందని కట్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి చైర్మన్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఎంబీసీ చైర్మన్ తెలుగు జెర్రిపేటి జైపాల్,



కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## బైపాస్ రోడ్డు పై నత్తనడక పనులు ప్రజలకు తీవ్ర అవస్థలు

ఇల్లంతకుంట, జనవరి 30 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బైపాస్ సీసీ రోడ్ల పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తారు రోడ్డు ఆనుకొని ఇరువైపులా సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు, పనులు మధ్యలో నిలిపివేయడంతో ఒకే దారిలో రాకపోకలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.బైపాస్ రోడ్డుకు సెంటర్‌లో డివైడర్ నిర్మించగా, ఒక వైపు మాత్రమే సీసీ రోడ్డు పనులు సగం వరకు పూర్తయ్యాయి. అయితే వివేకానంద చౌరస్తా నుంచి ఎస్సీ కాలనీ చివరి వరకు రోడ్డు వెడల్పు పనులు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు, వాహనదారుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఒల్లాద్రి ప్రభాకర్ ఇంటి ముందు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పేరుతో కాంపౌండ్ వాల్ తొలగించారు, ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభించక పోవడం గమనార్హం. కాంపౌండ్ తొలగించిన మట్టి, చెత్తను కూడా తీసుకెళ్లక పోవడంతో వారి ఇంటికి వెళ్లే దారి పూర్తిగా అడ్డంకిగా మారింది. ఇంట్లోకి వెళ్లేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాధితులు వాపోతున్నారు. మేము సహకారం అందించి మా కాంపౌండ్ వాల్‌లు తొలగించినప్పటికీ, పనులు ఆపేయడం వల్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎస్సీ కాలనీ నుంచి వివేకానంద చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు పనులు వెంటనే పూర్తి చేయాలని, డివైడర్ సెంటర్ నుంచి ఇరువైపులా అందరికీ సమానంగా రోడ్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, సర్పంచ్–పాలకవర్గం స్పందించి బైపాస్ రోడ్డు సీసీ పనులను వేగవంతం చేసి, ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణా

– పార్ పల్లి గోదావరి నది ఒడ్డున ఇసుక డంపులు

నిర్మల్ జిల్లా:– ప్రతినిధి జనవరి 30 తెలంగాణ పత్రిక

లక్ష్మణ్ చందా మండలం పార్ పల్లి గోదావరి పరివవాక ప్రాంతం నుండి ఇసుకకు మండల రెవెన్యూ, మరియు మైనింగ్ అధికారుల ద్వారా ఎటువంటి అనుమతి లేకుండా దర్జాగా నాలుగైదు ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తూ గ్రామంలో మరియు గ్రామ శివారులో డంపులు గా నిల్వచేసి ప్రజల ఆస్తిని దోపిడీ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.అధికారులు ఈ సందర్భంగా శ్రద్ధ చూపకపోవడం వలన జనాలు అధికారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై స్థానిక రెవిన్యూ అధికారులు స్పందించి అక్రమ ఇసుక అరికట్టేందుకు నియమ నిబంధనలతో కూడిన పకడ్బందీ ఆదేశాలు అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా పాలనాధికారికి ఆదేశాలు ఉన్నప్పటికీ సంబంధిత మండల రెవిన్యూ అధికారులు పట్టించుకోక



పోవడం వలన ఇసుక మాఫియా మరి రెచ్చిపోతూ ప్రజాధనాన్ని దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని ఇసుక మాఫియా దళారుల ఆగడాలను అరికట్టవలసిందిగా జనాలు అభిప్రాయపడుతున్నారు.

# శాంతియుత,నిష్పక్షపాత ఎన్నికలే పోలీస్ శాఖ లక్ష్యం

**– కామారెడ్డి జిల్లా ఎస్పీ**

కామారెడ్డి ,జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోమున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్. నామినేషన్ దాఖలు చివరి రోజు నేపథ్యంలో కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఎన్నికల నియమావళి అమలులో రాజీ లేదు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు శాంతియుత, నిష్పక్షపాత ఎన్నికలే పోలీస్ శాఖ లక్ష్యం జిల్లా ఎస్పీ. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. బారికేడ్లు,క్యూ లైన్లు , భద్రతా సిబ్బంది మోహరింపును ఆయన స్వయంగా పరిశీలించి విధుల్లో ఉన్న అధికారుల కు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉందని తెలిపారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా గుంపులుగా రావడం, నినాదాలు చేయడం లేదా ర్యాలీలు నిర్వహించడంపై నిషేధం ఉందని స్పష్టం చేశారు. శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం వైపు వచ్చే రహదారుల పై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రదేశాల్లోనే ఉంచాలని, ప్రధాన కూడళ్ల వద్ద నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. జిల్లాలో స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని ఎస్పీ తెలిపారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లెప్రసీ వ్యాధిపట్ల అపోహాలు నమ్మవద్దు

కామారెడ్డి ,జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవంద్రికల్ లెప్రసి కాలనీ గ్రామంలో శుక్రవారంకుష్టి వ్యాధి వ్యతిరేక దినం సమావేశం నిర్వహించి కుష్టి వ్యాధి ఎలా సోకుతుంది వాటి లక్షణాల గురించి మాట్లాడి జనవరి 30ని కుష్టి వ్యతిరేక దినముగా భావించాలని మహాత్మా గాంధీజీ కుష్టి వ్యాధి నివారణకు చేసిన కృషి వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన వర్ధంతి రోజైన జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు ఈ 15 రోజులు జిల్లా వ్యాప్తంగా ఈ స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహించబడుతుంది అనంతరం కుష్టి వ్యాధి నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించినాము కుష్టి వ్యాధి నివారణ పక్షోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలలో సమావేశాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని సూచించాము మన కామారెడ్డి జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలని చెప్పినాము లెప్రసీ కాలనీలోని రోగులకు దుప్పట్లు సెల్ఫ్ కేర్ కిట్స్ మందులు ఇచ్చినాము ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ జి ప్రదీప్ కుమార్ డిపిఎమ్ఓ కే జీవన్ ఇన్చార్జ్ డెమో వేణుగోపాల్ ఇన్చార్జి డిపిహెచ్ఎన్ జానా భాయ్ రిటైర్డ్ డిపిఎంఓ లక్ష్మీనారాయణ




సర్పంచ్ చందన సెక్రటరీ వెంకట్రామ చారి లింగంపేట పిహెచ్సి మెడికల్ అండ్ హెల్త్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# “ఉత్సాహంగా ముగిసిన జగదంబమాత-సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం“

**– భారీగా దర్శించుకున్న భక్తులు**

సదాశివనగర్, జనవరి30(తెలంగాణ పత్రిక):

జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజన సమాజం అన్ని రంగాల అభివృద్ధి చెందిందని సదాశివనగర్ మండలం యాచారం తాండ నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం ఆలయ 37వ వార్షికోత్సవం ఉత్సవంగా ముగిసింది. మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఉత్సవాలో హోమాలు,పూజలు,శ్రీ రాజరాజేశ్వర కళ్యాణ పూజలు నిర్వహించారు.ఉమ్మడి జిల్లాల నుండి భక్తులు భారీగా వచ్చి ఆలయాలను దర్శించుకున్నారు.ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.మూడు రోజులపాటు ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు.చివరి రోజు ఆలయాలను మహ ‘భోగ్ బండార్‘ నిర్వహించారు.యువతులు, మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక నృత్యాలు నిర్వహించారు.జగదంబమాత సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా తెలియజేశారని ఆలిండియా బంజారా సేవా సంఘం మాజీ అధ్యక్షులు బద్యానాయక్ అన్నారు.బంజారాల దిశా దశాను హైందవ ధర్మ గొప్పతనాన్ని తెలియజేయడానికి జగదంబ మాత సేవాలాల్



మహారాజ్ కృషి చేశారని ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్ రాథోడ్ పేర్కొన్నారు. జగదంబ మాత సేవాలాల్ మహారాజ్ అందరి ఆరాధ్య భగవంతుని ఆలయ పూజారి రమేష్ మహారాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంగ్యనాయక్,వైస్ చైర్మన్ లాల్ సింగ్ నాయక్,కార్యదర్శి పీర్సింగ్ నాయక్,సర్పంచులు గణేష్ నాయక్,ప్రమీలమోహన్ సింగ్,ప్రవీణ్ నాయక్,ప్రకాష్,తాండ సదర్ నాయక్ సంతోష్,లచ్చిరాం నాయక్, భాబ్యా నాయక్,శంకర్ నాయక్,సవాయిరాం,తాండ నాయకులు, కార్బరిలు, తాండ పెద్దలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగిన బార్ కౌన్సిల్ ఎన్నికల ఓటింగ్

కోదాడ: జనవరి 30 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ బార్ కౌన్సిల్ కు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా కోదాడ పోలింగ్ కేంద్రం నెం.69లో ముమ్మరంగా పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేంద్రం నెం.69 కు ఎన్నికల ప్రధాన రిటర్నింగ్ ఆఫీసర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సహాయ పోలింగ్ అధికారులు గా రామిశెట్టి రామకృష్ణ, సాధు శరత్ బాబు,యడ్లపల్లి వెంకటేశ్వర రావులను తెలంగాణ బార్ కౌన్సిల్ నియమించారు. ఈ ఎన్నికల కు ఎన్నికల పరిశీలకులు గా మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్, సహాయకులు గా షేక్ మోసిన్ అలీ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధాన పోలింగ్ అధికారి లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ



న్యాయవాదులు 115మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 23స్థానాల కోసం 203 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా కోదాడ కోర్టులో ఉన్న 117 మంది ఓటర్ల లో 115 మంది తమ ప్రాధాన్యత లు ఇస్తూ ఓటు వేశారన్నారు. పోలింగ్ కేంద్రం, ఇతర ఏర్పాట్లను బార్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. బార్ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న అభ్యర్థుల తరుపున న్యాయవాదులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బార్ కౌన్సిల్ అభ్యర్థి సాముల రాంరెడ్డి తన ఓటింగ్ సరళిని తెలుసుకునేందునకు వచ్చి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కోడూరు వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణ మూర్తి, మేకల వెంకట్రావు, దేవబత్తిని నాగార్జున రావు, పాలేటి నాగేశ్వరరావు, కొండల్ రెడ్డి, ఎంవిఎస్ శాస్త్రి, రంజాన్ పాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, సంపేట సుధాకర్, వాసు, కెఎల్ఎన్ ప్రసాద్, షేక్ హుస్సేన్, సామా నవీన్, ఎస్వి చలం, కె మురళి, షేక్ నయిమ్, ధనలక్ష్మి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జాయిగూడెం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న

**– జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 30

సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గద్దెలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. సమ్మక్క-సారలమ్మ గద్దెలను ఎస్పీ దర్శించుకున్నారు. గద్దెల దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటుచేసిన బందోబస్తును పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు, సీఐ సురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో విద్యుత్ షాక్.. టిప్పర్ టైర్లు దగ్ధం

**– డ్రైవర్ కు త్రుటిలో తప్పిన ప్రమాదం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జనవరి 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గాంధీ నగర్‌లో పెను ప్రమాదం తప్పింది. ఇటుకల లోడుతో వచ్చిన ఓ టిప్పర్.. అన్‌లోడ్ చేయడానికి జాకీ లేపుతుండగా, పైన ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ అవడంతో, టిప్పర్ వెనుక టైర్లు పూర్తిగా కాలిపోయాయి. డ్రైవర్ అప్రమత్తంగా ఉండటంతో ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో , గాంధీనగర్ గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



## 11.వ. వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా యేషాల సంధ్య నామినేషన్ చేశారు




తెలంగాణ పత్రిక బోధన్ మండలం.జనవరి. 30.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 11వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఏషాల సంధ్య నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో సంధ్య తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు విజయవంతంగా ముగింపు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి,30

తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది.ఈ ఎన్నికలు పోలింగ్ ఆఫీసర్ లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహించబడ్డాయి. మొత్తం 326 మంది ఓటర్లు ఉండగా, అందులో సుమారు 288 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, అత్యంత పద్ధతిగా శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ సాగింది. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సక్రమంగా సీల్ చేసి, భద్రతా ఏర్పాట్ల మధ్య బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారికి సీనియర్ న్యాయవాది ఎర్రపాటి కృష్ణ, న్యాయవాదులు ధారావత్ రాధాకృష్ణ హర్షిత సహకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఈ ఎన్నికలు విజయవంతంగా ముగిసినట్లు పోలింగ్ ఆఫీసర్ తెలిపారు.

## జంగం సరోజన కుటుంబాన్ని పరామర్శించిన వేములవాడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉడతల రాము

వేములవాడ, జనవరి,30,తెలంగాణ పత్రిక.

వరంగల్ జిల్లా వసంతపురం గ్రామంలో అనారోగ్యంతో అకాల మరణం చెందిన జంగం సరోజన కుటుంబాన్ని పర మర్శించి వారి కుటుం బానికి ప్రగడ సాను భూతిని తెలియజేసిన వేములవాడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉడతల రాము. వారి వెంట రాంబాబు, ప్రశాంత్ రాజారాం తదితరులు ఉన్నారు.



# రెండో రోజు నామినేషన్ల జోరు

కామారెడ్డి, జనవరి 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో రెండో రోజు నామినేషన్ల జోరు కొనసాగింది. మొదటిరోజు మందకొడిగా సాగిన నామినేషన్ల ప్రక్రియ గురువారం పుంజుకుంది. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మొత్తం 348 నామినేషన్లు దాఖలయ్యాయి. కామారెడ్డి మున్సిపాలిటీలో 203, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో 24, బాన్సువాడ మున్సిపాలిటీలో 87, బిచ్కుంద మున్సిపాలిటీలో 34 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో కామారెడ్డి మున్సిపాలిటీలో బీజేపీ నుంచి 51, సీపీఐఎం 01, కాంగ్రెస్ 86, ఎంఐఎం 01, బీఆర్ఎస్ పార్టీ నుంచి 45, గుర్తింపు పొందిన ఇతర పార్టీల ద్వారా 8 తోపాటు, స్వతంత్ర అభ్యర్థులు 11 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

# పగటి దొంగలు అరెస్ట్





తెలంగాణ పత్రిక జహీరాబాద్ ప్రతినిధి జనవరి 30,

జహీరాబాద్ ఆదర్శ నగర్ లో ఈ నెల 22న మహిళను కత్తితో బెదిరించి గొలుసు దొంగిలించిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.4.70 లక్షల విలువైన రెండున్నర తులాల బంగారు గొలుసు, బైక్ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ సైదా నాయక్ తెలిపారు. పక్కా సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితులను రిమాండ్ తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. కనుక మహిళలు రోడ్ల పైన ఒంటరిగా నడిచి వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు తెలిపారు.

# మద్యం సేవిస్తున్న వారిని పట్టుకున్న పోలీసులు కేఫ్ పై కేసు నమోదు



నార్సింగి జనవరి 30 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని కేఫ్ లో అక్రమంగా మద్యం తాగడానికి అనుమతిస్తున్న కేఫ్ నిర్వాహకుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బీమరి సృజన తెలిపారు.జాతీయ రహదారి 44 పై ఉన్న నార్త్ ఈస్ట్ కేఫ్ లో మద్యం తాగడానికి అనుమతి స్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు గురువారం సాయంత్రం 6 గం లకు ఎస్ఐ సృజన సిబ్బందితో చేరుకుని కేఫ్ లో సోదాలు నిర్వహించారు.సోదాలు చేస్తున్న పోలీసులను గమనించి కేఫ్ లో మద్యం తాగుతున్న వారు పారి పోగా విషయాన్ని సుమోటో గా తీసుకుని పంచుల సమక్షం లో పంచనామ నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా మద్యం తాగడానికి అనుమతిస్తున్న నార్త్ ఈస్ట్ కేఫ్ యజమాని దొంతిరెడ్డి రవీందర్ రెడ్డి తండ్రి చంద్రా రెడ్డి కేఫ్ ఉద్యోగి వర్ధం మహేష్ తండ్రి లచ్చయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు.

# ఆరోగ్య ఉపకేంద్ర ప్రహరీ గోడకు 5 లక్షల ఎస్డీఎఫ్ నిధులు మంజూరు

– మాట ఇచ్చినట్లే నిధులు తెచ్చిన జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 30:

వీపనగండ్ల మండల కేంద్ర పరిధిలో పుల్గర్ చర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ జిల్లా నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి మరోసారి మాట తప్పని నాయకుడని నిరూపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పుల్గర్ చర్ల గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్ర ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్డీఎఫ్ నిధుల కింద 5 లక్షల రూపాయల ప్రొసీడింగ్స్‌ను తీసుకురావడం జరిగింది. గ్రామంలోని ప్రజలు స్థానిక ఎన్నికలలో రాజకీయాల్ని సరిగా అర్థం చేసుకోకపోయినా, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, యువకులు, వారి అనుచరులు కలిసి నిరంతరం శ్రమిస్తూ మంత్రి గారి సహకారంతో నిధులు తెచ్చారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం ఫోటోలు దిగడం, పత్రికల్లో ప్రచారం చేసుకోవడం కాదని, నిజంగా అభివృద్ధి చేయాలంటే గ్రామానికి నిధులు తీసుకొచ్చే నాయకత్వం అవసరమని గ్రామ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి ఓట్లు అడిగిన నాయకులు, అభివృద్ధి చేస్తామంటూ ముందుకు వచ్చిన వారు గ్రామానికి నిధులు తెచ్చి చూపించాలని వారు సూచించారు. గెలుపోటములు సహజమైనవే అయినా, గ్రామ అభివృద్ధి మాత్రం సమయానికి జరగాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని ప్రజలు ఒకసారి ఆలోచించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు జిల్లా నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి చొరవతో పుల్గర్ చర్ల గ్రామానికి భారీగా నిధులు వచ్చినట్టు తెలిపారు. హెల్త్ సెంటర్ భవనానికి 20 లక్షలు, కొత్త గ్రామ పంచాయతీ భవనానికి 20 లక్షలు, ఎస్సీ సబ్ ప్లాన్ కింద 40 లక్షల నిధులు తెచ్చి పనులు పూర్తి చేశాం అన్ని చెప్పారు. స్థానిక సర్పంచ్ లేకుండానే ఈ నిధులు సాధించడం విశేషమని పేర్కొన్నారు. జూపల్లి కృష్ణారావు, నాయకత్వంలో రఘునాథ్ రెడ్డి, ఆశయాలతో భవిష్యత్తులో కూడా గ్రామానికి మరిన్ని నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి తమను మరువకుండా సహకరించినందుకు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, జిల్లా నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి గ్రామ ప్రజల తరపున, గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR (PLANNING) :: WANAPARTHY

# వీణవంక సమ్మక్క- సారలమ్మ తల్లులను దర్శించుకున్న ప్రముఖులు





– ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టి కమిషన్ చైర్మన్..ఈ శ్రీనివాస్ ఐఏఎస్, డైరెక్టర్ సునీల్ కుమార్..

వీణవంక ప్రతినిధి, జనవరి 30 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా సాగుతున్న 50 సంవత్సరాల సమ్మక్క –సారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా వన దేవతలను దర్శించుకునేందుకు ప్రముఖులు విచ్చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్టి కమిషన్ చైర్మన్ ఈ శ్రీనివాస్ ఐఏఎస్, డైరెక్టర్ సునీల్ కుమార్ లు వన దేవతలను దర్శించుకున్నారు. మినీ మేడారం ఉత్సవ కమిటీ ధర్మకర్తలు పాడి రామకృష్ణారెడ్డి, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి, పాడి వంశస్థులు పాడి రాజిరెడ్డి, పాడి బ్రహ్మానందరెడ్డి, పాడి రఘునందన్ రెడ్డి, పాడి కళ్యాణ్ రెడ్డి, పాడి సుధాకర్ రెడ్డి, పాడి త్రిగుణ సేన రెడ్డి, చింతల బాలాజీ రెడ్డి ,పోతిరెడ్డిపల్లి లో జాతర నిర్వాహకులు పరిపాటి లక్ష్మారెడ్డి, పరిపాటి రవీందర్ రెడ్డి, పరిపాటి వంశస్థులు, కోర్కల్ గ్రామంలో జాతర నిర్వాహకులు కర్ర హరిన్ రెడ్డి, చల్లూరు గ్రామంలో నిర్వాహకులు బొంగోని రాజయ్య గౌడ్,కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు, మార్కెట్ డైరెక్టర్లు మాదాసి సునీల్, సతీష్, కాంగ్రెస్ నాయకులు చింతల శ్యాంసుందర్ రెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,కోమ్మిడి రాకేష్ రెడ్డి, ఓరం శ్రీనివాస్, తహసిల్దార్ రాజమల్లు, వీణవంకగ్రామ కార్యదర్శి యశోద,ఐకెపి సిబ్బంది తదితరులు దర్శించుకున్నారు.

# మేడారం జాతర: గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క.. జనసంద్రంగా మారిన వనం





– వైభవంగా సమ్మక్క గద్దె చేరే ఘట్టం.. పోటెత్తిన భక్తజనం
– వివిధ రాష్ట్రాల నుంచి పోటెత్తిన లక్షలాది భక్తులు
– వనదేవతలకు మొక్కులు చెల్లించిన బ్రిటిష్ అధికారి

జనవరి 30 తెలంగాణ పత్రిక

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర మూడో రోజైన శుక్రవారం పతాకస్థాయికి చేరింది. వనదేవత సమ్మక్క తల్లి గద్దెపై కొలువుదీరడంతో మేడారం ప్రాంగణం భక్తులతో జనసంద్రంగా మారింది. లక్షలాది మంది భక్తులు భక్తిపారవశ్యంతో అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులతో మేడారం కిక్కిరిసిపోయింది. ఆలయ పరిసరాలు, జంపన్న వాగు భక్తులతో నిండిపోయాయి. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసింది. జాతర ప్రశాంతంగా సాగుతోందని అధికారులు తెలిపారు. ఈ జాతరకు ప్రముఖుల తాకిడి కూడా కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ శుక్రవారం మేడారం సందర్శించి, సంప్రదాయ వస్త్రధారణలో తులాభారం మొక్కు చెల్లించుకున్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఆయనకు జాతర ప్రాశస్త్యాన్ని వివరించారు. వీరితో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రులు కొండా సురేఖ, భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం గురువారం రాత్రి జరిగింది. చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని గిరిజన సంప్రదాయాల నడుమ మేడారంలోని గద్దెపైకి తీసుకొచ్చారు. సమ్మక్క తల్లి ప్రయాణం ప్రారంభమవగానే, జిల్లా ఎస్పీ గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అర్ధరాత్రి దాటాక సమ్మక్క తల్లి గద్దెపైకి చేరారు. ఇప్పటికే సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరగా, సమ్మక్క తల్లి కూడా చేరడంతో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

# రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదు: హరీశ్ రావు

– తెలంగాణ జలాలను ఏపీకి దోచిపెడుతున్నారని హరీశ్ మండిపాటు

జనవరి 30 తెలంగాణ పత్రిక



తెలంగాణ జలాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రకు దోచిపెడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఈ ప్రాంతంవాడే తెలంగాణకు ద్రోహం చేస్తున్నాడని కాళోజీ ముందే చెప్పినట్టే... సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెడుతున్నారని అన్నారు. పక్కా పథకం ప్రకారం పోలవరం–నల్లమలసాగర్ కు ఏపీ ప్రభుత్వానికి రేవంత్ సర్కార్ సహకరిస్తోందని ఆరోపించారు. ఇందులో భాగంగానే సుప్రీంకోర్టులో చెల్లని రిట్ పిటిషన్ వేసి, వాపస్ తెచ్చుకున్నారని విమర్శించారు. తొలి నుంచి కూడా గోదావరి నదీ జలాల అక్రమ తరలింపుపై బీఆర్ఎస్ అప్రమత్తం చేస్తూనే ఉందని... అయినా కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని హరీశ్ అన్నారు. ముల్లు కర్రతో పొడుస్తూ మొద్దు నిద్ర లేపుతున్నా... కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పులు చేస్తూనే ఉందని దుయ్యబట్టారు. జలద్రోహం విషయంలో కత్తి చంద్రబాబుదని, పొడిచేది రేవంత్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నాడని విమర్శించారు. చంద్రబాబు కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్ ను తెలంగాణ సమాజం క్షమించదని హరీశ్ అన్నారు. రేవంత్ దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, రాష్ట్ర నీటి హక్కుల కోసం మరో పోరాటం చేస్తామని ప్రకటించారు. తెలంగాణకు జరుగుతున్న దోపిడీపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పటికైనా నోరు విప్పాలని డిమాండ్ చేశారు.